
ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 గురువారం 24 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## ఆటో ఎగుమతుల జోరు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో ఆటోమొబైల్ ఎగుమతులు 22 శాతం వృద్ధి చెందినట్లు భారత ఆటోమొబైల్ తయారీదారుల సమాఖ్య (సియామ్) వెల్లడించింది. ఈ కాలంలో మొత్తం ఎగుమతులు 14,57,461 యూనిట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇవి 11,92,566 యూనిట్లుగా ఉన్నాయి. ప్యాసింజర్ వాహన ఎగుమతులు రికార్డు స్థాయికి చేరటంతో పాటు ద్విచక్ర, వాణిజ్య వాహన విభాగాల్లో బలమైన పెరుగుదల ఈ వృద్ధికి కారణమని సియామ్ పేర్కొంది. జూన్ త్రైమాసికంలో ప్యాసింజర్ వాహన ఎగుమతులు 2,04,330 యూనిట్లుగా ఉన్నాయి. పశ్చిమాసియా సహా అమెరికా మార్కెట్లలో స్థిరమైన డిమాండ్ కారణంగా ఎగుమతులు గణనీయంగా పెరిగాయని తెలిపింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# 42 శాతం సాధిస్తాం



### కేంద్రం మెడలు వంచైనా తెస్తాం.. రైతు చట్టాల్నీ అలాగే రద్దు చేయించాం

- బీసీ రిజర్వేషన్లపై బీజేపీది ద్వంద్వ వైఖరి.. అసెంబ్లీలో మద్దతు.. కేంద్రంలో తాత్సారం
- రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడిది వితండవాదం.. ముస్లింల సాకుతో బీసీ రిజర్వేషన్లకు మోకాలడ్డు
- బండి సంజయ్, కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు.. దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ కులగణన
- తెలంగాణ ప్రజల తరఫున కేంద్రాన్ని కోరుతున్నా.. ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించాలి. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు ఇకపై కూడా అమలు చేస్తామని ఒక ఇంటర్వ్యూలో చెప్పిన అమిత్ షాను బీజేపీ నుంచి సస్పెండ్ చేస్తారా? కేంద్రం మెడలు వంచైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో మూడు వ్యవసాయ నల్లచట్టాలు చేస్తే.. వాటిని ఉపసంహరించుకునేలా చేశామని గుర్తు చేశారు. తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వ మెడలు వంచి రద్దు చేయించామని అన్నారు. చివరికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ రైతులకు క్షమాపణలు చెప్పాల్సి వచ్చిందన్నారు. బుధవారం ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీసీ - మిగతా 2లో



# పట్టువీడని ప్రతిపక్షాలు

- పార్లమెంట్ ఉభయ సభల్లో కొనసాగిన ఆందోళనలు, నిరసనలు
- ప్లకార్డులు ప్రదర్శించే వారిపై చర్యలుంటాయని స్పీకర్ ఓం బిర్లా హెచ్చరిక
- వీధుల్లో చేయాల్సిన ప్రదర్శనలు సభలో చేస్తున్నారని మండిపాటు
- అయినా వెనక్కి తగ్గని ప్రతిపక్ష ఎంపీలు
- లోక్‌సభ, రాజ్యసభ గురువారానికి వాయిదా



# నిన్న కల్తీ కల్లు.. నేడు కల్తీ మద్యం

- రెక్టిఫైడ్ స్పిరిట్‌తో కల్తీ మద్యం తయారీ
- బ్రాండ్ల వారీగా నకిలీ లేబుల్స్, స్టిక్కర్లు
- సూర్యాపేట ఘటన ఎక్సైజ్‌లో కలవరం

**సూర్య న్యూస్ హైదరాబాద్**

మొన్నటి వరకు గంజాయి, డ్రగ్స్.. నిన్న కల్తీకల్లు కేసులతో సతమతమైన ఎక్సైజ్ శాఖను ఇప్పుడు కల్తీ మద్యం కలవరపెడుతోంది. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే రెక్టిఫైడ్ స్పిరిట్(ఆర్ఎస)తో యథేచ్ఛగా కల్తీమద్యాన్ని తయారు చేస్తున్నారు. దానికి వేర్వేరు బ్రాండ్ల వారీగా నకిలీ లేబుళ్లు, స్టిక్కర్లను అంటిస్తూ.. విక్రయాలు సాగిస్తున్నారు. మూడ్రోజుల క్రితం సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురంలోని ఒక రైస్‌మిల్లులో పెద్ద - మిగతా 2లో

# కరవు తీరా వాన



- రాష్ట్రంలోని పలుచోట్ల కుండపోత వర్షాలు
- వరంగల్ ఉమ్మడి జిల్లాలో వరద బీభత్సం
- వెంకటాపురంలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదు
- అల్లాడిన కరీంనగర్ కార్పొరేషన్
- వచ్చే మూడు రోజులు భారీ వర్షసూచన

**సూర్య న్యూస్ హైదరాబాద్/కరీంనగర్**

రాష్ట్రవ్యాప్తంగా బుధవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ఎడతెరపి లేకుండా వర్షాలు కురిశాయి. వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మెదక్, నల్గొండ, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాల పరిధిలో భారీ వర్షాలు పడ్డాయి. రాజధాని హైదరాబాద్‌లోనూ రోజంతా వాన పడుతూనే ఉంది. జంట జలాశయాల్లోకి మూసీ, ఈసీ నదుల నుంచి నీరు భారీగా చేరుతోంది. వివిధ జిల్లాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతుండటంతో పలుచోట్ల రోడ్లు తెగిపోయాయి. వరిపొలాలు నీట మునిగాయి. ములుగు జిల్లా వెంకటాపురంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం రాత్రి వరకు ఏకంగా 46.9 సెం.మీ. వర్షపాతం నమోదైంది. బుధవారం - మిగతా 2లో



# ట్రంప్ వ్యాఖ్యలపై మౌనమెందుకు?

- బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ఎన్నికల మోసం
- ప్రధానిపై రాహుల్ విమర్శలు



# రేసులో ఆరుగురు?

- ఉప రాష్ట్రపతి పదవిపై పలు ఊహాగానాలు
- మళ్లీ గవర్నర్‌కే దక్కుతుందా?
- అందులో సీఎం, గవర్నర్లు, ఎంపీలు
- ఉప రాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని మొదటగా పరిశీలించేది బిహార్ నుంచే అన్న ఉహాగానాలు



# మిగ్ స్థానంలో తేజస్

- సెప్టెంబర్‌లో మిగ్–21కు వీడ్కోలు పలకనున్న వాయుసేన
- తేజస్ ఎంకే–1ఏ యుద్ధవిమానాలతో భర్తీ

## 'స్థానిక' రిజర్వేషన్ల పెంపుపై
# తొలగని సందిగ్ధత




- ఇప్పటివరకు వెలువడని ఆర్డినెన్స్
- ఇంకా రాజ్‌భవన్‌కే చేరలేదంటూ అధికార వర్గాల్లో చర్చ
- ఏజీని గవర్నర్ పిలిపించి ఆరా తీశారనే ప్రచారం
- ఎన్నికల సన్నాహాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం, పంచాయతీరాజ్ శాఖ

**సూర్య న్యూస్ హైదరాబాద్**

రాష్ట్రంలో రాజకీయాలన్నీ బీసీ రిజర్వేషన్ల పెంపుదలకు ఉద్దేశించిన ఆర్డినెన్స్ చుట్టే తిరుగుతున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రాతిపదికగా సర్వత్రా చర్చ సాగుతోంది. కేంద్రం అనుమతి పొందేలా ఒత్తిడి తీసుకుని వస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఇదే జరిగితే స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించిన రిజర్వేషన్లతో ఎన్నికల నిర్వహణకు ఏ మేరకు అవకాశం ఉందన్నదీ - మిగతా 2లో



# ఆ ఐదు గ్రామాల్లో సర్వే మ్యాప్, భూధార్ అమలు

- నక్షా మ్యాప్‌లు కూడా ఖరారు
- నక్షా లేని గ్రామాల్లో రీసర్వే చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశాలు
- గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని భూసమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది
- రాష్ట్రంలోని 413 గ్రామాల్లో నక్షాలు లేకపోయినా పట్టించుకోలేదు

# 42 శాతం సాధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

రిజర్వేషన్లపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. “బీజేపీ వాళ్లు వితండవాదం చేస్తున్నారు. శాసనసభలో చర్చ జరిగినప్పుడు తీర్మానానికి బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం, సీపీఐ మద్దతు ఇచ్చాయి. ఓవైపు తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు ఇస్తుంటే.. కేంద్ర బీజేపీ తాత్సారం చేస్తోంది. ఇక ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రాంచందర్‌రావు మాత్రం ‘మీరెలా చేస్తారు? మీరు హామీ ఇచ్చుకుంటే మీరే చేసుకోండి’ అని అంటున్నారు. లేదంటే ముస్లింలను రిజర్వేషన్ల నుంచి తొలగించండని వితండవాదం చేస్తున్నారు. ఇవాళ బీజేపీకి, కాంగ్రెసకు వేర్వేరు రాజ్యాంగాలు లేవు. అందరికీ అంబేద్కర్ రాజ్యాంగం ఒక్కటే. ఆ రాజ్యాంగానికి లోబడే రిజర్వేషన్లు పెంచాలంటున్నాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు. వందేళ్ల నుంచి వాయిదా పడుతూ వస్తున్న బీసీ రిజర్వేషన్లు, కులగణనను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా పూర్తిచేసిందని తెలిపారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని, దానిని బీజేపీ, బీఆర్ఎస్ ఓర్వలేకపోతున్నాయని మండిపడ్డారు.

**42 శాతం బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనే కృతనిశ్చయంతో తమ ప్రభుత్వం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జూలై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందని గుర్తు చేశారు. బీసీలకు విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం కలవనున్నట్లు సీఎం చెప్పారు. సాయంత్రం కాంగ్రెస్ ఎంపీలకు ఈ అంశాన్ని వివరిస్తామన్నారు.

**అమిత్ షాను సస్పెండ్ చేస్తారా?**

బీసీల రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సంజయ్.. ముస్లింలను సాకుగా చూపుతున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎసఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని తెలిపారు. బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించాలన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఇకపై కూడా అమలు చేస్తామని అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని రేవంత్ ప్రస్తావించారు. ఇందుకు బీజేపీ నేతలు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో తాము చేపట్టిన కుల సర్వేలో 56.4 శాతం బీసీలు ఉన్నట్లు తేలిందని, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం అగ్ర వర్గాలవారు ఉన్నట్లు వెల్లడైందన్నారు. కాగా, 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందినవాళ్లం కాదని చెప్పారని, ఇదో కొత్త పరిణామమని అన్నారు.

**ఓబీసీ రిజర్వేషన్లకు లోక్‌సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్**

కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్ అన్నారు. కులగణన చేపట్టబోమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణలో తాము కులగణన చేపట్టాక తమను అనుసరిస్తూ గెజిట్ విడుదల చేసిందని పేర్కొన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్టుగా నిలుస్తాయన్నారు. ఈడబ్ల్యూఎసకు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందన్నారు. అలాగే, స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే విషయాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నామని మరో ప్రశ్నకు సమాధానంగా సీఎం చెప్పారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్ఎసకు నాయకుడు లేడని రేవంత్ అన్నారు. కేసీఆర్ ఇంట్లోనే కోతుల కొట్లాట ఉందని వ్యాఖ్యానించారు. కుల పెద్దనో, కుటుంబంలోని వ్యక్తో కూర్చుని మాట్లాడితే వారి సమస్య పరిష్కారమవుతుందని, కానీ.. ఇంట్లో పంచాయితీ కేవలం ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకేనని అన్నారు. 2008లో హరీశ్‌రావు ఆనాటి సీఎం రాజశేఖర్‌రెడ్డిని కలిశారని, తర్వాత కులపెద్దలతో చర్చల్లో అంతా సవ్యంగా మారిందని గుర్తు చేశారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ తిప్పిపంపారన్న బీఆర్ఎస్ నేతల విమర్శలను రేవంత్‌రెడ్డి ఖండించారు. ‘వాళ్లు పిచ్చోళ్లు.. వాళ్లకు ఏ అవగాహన లేదని చెప్పడానికి ఇది సరిపోదా?’ అని వ్యాఖ్యానింరు. ఏ బిల్లును రాష్ట్రపతి, గవర్నర్‌కు పంపినా క్లారిఫికేషన్ కోరతారని, ఇది సర్వసాధారణమని అన్నారు. ఈ విషయంలో గవర్నర్ ఆఫీసు అడిగితే వెంటనే సమాధానం ఇచ్చామని తెలిపారు.

**దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి: ముఖ్యమంత్రి రేవంత్**

ఉపరాష్ట్రపతి పదవిని తెలంగాణ నేత బండారు దత్తాత్రేయకు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగదీప్ ధన్ ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడం దురదృష్టకర పరిణామమన్నారు. గతంలో ఏపీకి చెందిన వెంకయ్యానాయుడుకు ఉపరాష్ట్రపతి పదవి లభించిందని, ఇప్పుడు తెలంగాణకు చెందిన నేతను ఆ పదవిలో నియమించాలని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్ ఆరోపించారు. బీసీ వర్గానికి చెందిన దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని, బీసీ అయిన బండి సంజయ్‌ను రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తొలగించి.. రాంచందర్‌రావుకు కట్టబెట్టారని విమర్శించారు. తమ ప్రాంత నాయకుల తలల్ని ఎన్డీఏ ప్రభుత్వం పూర్తిగా కోసేసిందని వ్యాఖ్యానించారు. అక్కడి నుంచి అసలు నాయకత్వమే లేకుండా చేయడమనే కుట్ర దీని వెనుక ఉందని ఆరోపించారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కోరారు. అయితే తాను ఈ డిమాండ్‌ను తెలంగాణ ప్రజల తరఫున చేస్తున్నానని, ఇండియా కూటమి తరఫున కాదనితెలిపారు. అది ఏఐసీసీ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయమన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ నాయకత్వంతో తెలంగాణ పక్షాన మాట్లాడతానన్నారు. దత్తాత్రేయ పేరు మోదీ ప్రకటిస్తే తాను ఇండియా కూటమి నేతలతో కూడా మాట్లాడతానని చెప్పారు. దత్తాత్రేయకు పదవి ఇస్తే తెలంగాణలో బీసీలకు న్యాయం జరిగినట్లు కూడా అవుతుందని అన్నారు. మోదీ బీసీ కాదని, కన్వర్టెడ్ బీసీ అని రేవంత్ వ్యాఖ్యానించారు.

**రేపు క్యాబినెట్ భేటీ**

**బీసీల 42శాతం రిజర్వేషన్ల ఆర్డినెన్స్, స్థానిక ఎన్నికలపై చర్చించే అవకాశం**

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం శుక్రవారం (25న) జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలోని ఆరో అంతస్తు క్యాబినెట్ హాల్‌లో సాయంత్రం 4 గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. ఈ మేరకు తమ శాఖలకు సంబంధించిన ఎజెండా అంశాలను పంపించాల్సిందిగా అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం ఆదేశించారు. కాగా, బీసీల 42 శాతం రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహించనున్న ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు మహిళలకు మరో పథకాన్ని ప్రారరంభించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 ఏళ్లు దాటిన యువతులు, మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున భృతిని అందించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దీనిపై క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశముంది. ఇక బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేసుకోవడానికి ప్రభుత్వం పలు రకాలుగా ప్రయత్నిస్తోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబరు 30లోపు నిర్వహించాల్సి ఉంది. బీసీ రిజర్వేషన్ల అంశం తేలితే తప్ప.. ఎన్నికల వ్యవహారం తేలేటట్లు లేదు. దీనిపైనా క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

# ఆ ఐదు గ్రామాల్లో సర్వే మ్యాప్, భూధార్ అమలు

హైదరాబాద్

పైలట్ పద్ధతిలో భూముల రీసర్వే నిర్వహించిన రాష్ట్రంలోని ఐదు గ్రామాల్లో త్వరలోనే సర్వే మ్యాప్ నిబంధనతో పాటు భూధార్ కార్డుల జారీని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. ఈ సర్వే విజయవంతంగా పూర్తయిందని, సర్వే పూర్తయిన ఐదు గ్రామాలకు త్వరలోనే నక్షా మ్యాప్‌లు కూడా ఖరారు చేస్తామని ఆయన వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టు కింద సలార్‌నగర్, కొమ్మనాపల్లి, మొలుగుమాడ, నూగూరు, షాహిద్‌నగర్ గ్రామాల్లో జరిగిన రీసర్వేపై బుధవారం సచివాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేశ్‌కుమార్, సర్వే శాఖ కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతులతో పాటు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, ఆ గ్రామాల్లో భూముల రీసర్వేలో పాల్గొన్న ఏజెన్సీల ప్రతినిధులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. సమీక్షలో భాగంగా ఆయా గ్రామాల్లో సర్వే జరిగిన తీరును మంత్రి తెలుసుకున్నారు. సర్వే నిర్వహించిన విధానం, సర్వే సందర్భంగా వెలుగు చూసిన సమస్యల గురించి అధికారులు మంత్రికి వివరించారు.

అనంతరం పొంగులేటి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని భూసమస్యలను బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. రాష్ట్రంలోని 413 గ్రామాల్లో నక్షాలు లేకపోయినా పట్టించుకోలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం అనేక సంస్కరణలు, విధానాలు అమల్లోకి తెచ్చామని చెప్పారు. పైలట్ పద్ధతిన భూముల రీసర్వే విజయవంతంగా అమలైనందున ఆయా గ్రామాల్లో వచ్చిన ఫలితాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో నక్షాలు లేని మిగిలిన గ్రామాల్లో భూముల సర్వేకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆ ఐదు గ్రామాలకు నక్షాలు తయారవుతున్నందున భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా భూముల క్రయవిక్రయాల సందర్భంగా జత చేయాల్సిన సర్వే మ్యాప్, ప్రతి భూమికి ఆధార్ తరహాలో ఇచ్చే భూధార్ నెంబర్‌ను కేటాయించే ప్రక్రియను కూడా అమలు చేయాలని యోచిస్తున్నామని చెప్పారు. ఈ ఐదు గ్రామాల్లో ఐదు గుంటలకు పైగా ఉండి రికార్డుల్లో లేని భూములకు కొత్త సర్వే నెంబర్లు ఇవ్వాలని, ఆయా గ్రామాల్లోని రెవెన్యూ, అటవీ, దేవాదాయ, వక్ఫ్ భూముల వివరాలను కూడా రికార్డుల్లో నమోదు చేయాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు.

**భూములు విలువల సవరణపై కీలక భేటీ**

రాష్ట్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల విలువలను సవరించే ప్రక్రియలో మరో అడుగు ముందుకు పడింది. ఇందుకు సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సచివాలయంలో ఉన్నతాధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. సీఎం ముఖ్యకార్యదర్శి వి.శేషాద్రి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, ఆ శాఖ ముఖ్య అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా రాష్ట్రంలోని భూములు, ఆస్తుల ప్రభుత్వ విలువలను ఎప్పటి నుంచి సవరించాలి, ఎలా సవరించాలన్న దానిపై చర్చించారు. వ్యవసాయ భూములకు సంబంధించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వారీగా విలువల సవరణ ప్రతిపాదనలను మంత్రి తెలుసుకున్నారు. ప్రస్తుతానికి ఔటర్ రింగురోడ్డు లోపలి భాగంలో ఉన్న 38 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో విలువల సవరణలను అమలు చేసే విషయంపై సమాలోచనలు జరిపారు. త్వరలోనే మరోమారు సమావేశమై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం.

# దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?’



**ముంబై:** మహారాష్ట్రలో కొనసాగుతున్న భాషా వివాదంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ‘ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతారా?.. అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది’ అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో తాను ఉన్న సమయంలో ఇలాంటి భాషా వివాదాన్ని చూశానని తెలిపారు. ఒకరోజు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తాను కారులో ప్రయాణిస్తుండగా, రోడ్డు పక్కన ఒక వ్యక్తిపై పలువురు దాడి చేయడాన్ని తాను చూశానన్నారు. తరువాత తాను జోక్యం చేసుకుని, ఆరా తీయగా, బాధితుడు ఉత్తర భారతదేశానికి చెందిన లారీ డ్రైవర్ అని తెలిసిందన్నారు. అతను హిందీలో మాత్రమే మాట్లాడగలడని, అయితే దాడి చేసిన వారు అతనిని తమిళంలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారని తెలుసుకున్నానన్నారు. భాషపై ద్వేషాన్ని వ్యాప్తి చేయడం ప్రమాదకరమని గవర్నర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజలను విభజించడమే కాకుండా ఇతరులు రాష్ట్రానికి రాకుండా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కొత్త పరిశ్రమలు ఇక్కడికి రావని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవాలని, భాష ఎప్పుడూ హింస లేదా వివక్షకు కారణం కాకూడదని గవర్నర్ పేర్కొన్నారు. మనం మాతృభాషను చూసి గర్వపడుతూనే ఇతర బాషలను కూడా నేర్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గవర్నర్ వ్యాఖ్యలను సమర్థించిన మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ మాట్లాడుతూ ‘మరాఠీ మన మాతృభాష. అది మనకు గర్వకారణం. అయితే ఎవరైనా మరాఠీలో మాట్లాడాలని బలవంతం చేయడం లేదా వారిపై దాడి చేయడం సరైనది కాదు. మనం కూడా మహారాష్ట్రను దాటి ఎప్పుడైనా బయటకు వెళతాం. అక్కడ ఎవరైనా తమిళం లేదా బెంగాలీలో మాట్లాడాలని డిమాండ్ చేస్తే మనం ఏం చేయగలం? అని ?ప్రశ్నించారు. అన్ని భాషలను గౌరవించాలని గిరీష్ మహాజన్ అన్నారు.

# కరవు తీరా వాన

-మొదటిపేజీ తరువాయి

ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు(23.4 సెం.మీ.), హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి(14.4), మణుగూరు(12.8), సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెం(11.5), భూపాలపల్లి జిల్లా టేకుమట్ల(10.2), భద్రాద్రి జిల్లా కరకగూడెం(10.1)లో భారీ వర్షాలు నమోదయ్యాయి. కరీంనగర్‌లోని పలు కాలనీల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి గురువారం నాటికి అల్పపీడనంగా మారి... మరో మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది.

**వాన జోరుతో వరద హోరు**

ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదైంది. వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లోనూ చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షం పడింది. ములుగు జిల్లా ఏటూరునాగారంలో 18.2 సెం.మీ., మంగపేటలో 15.4, వెంకటాపురం మండలం ఆలుబాకలో 14.1 సెం.మీ వర్షపాతం నమోదైంది. వరద ఉద్ధృతికి వెంకటాపురం–భద్రాచలం తాత్కాలిక రహదారి రాళ్లవాగు కొట్టుకుపోయింది. వెంకటాపురంలో బీసీ బాలుర వసతి గృహాన్ని వరద నీరు చుట్టుముట్టింది. ఏటూరునాగారం మండలం దొడ్ల–మల్యాల మధ్య జంజన్నవాగు మట్టిరోడ్డు కొట్టుకుపోవడంతో మూడు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. వెంకటాపురం మండలం వీఆర్‌కేపురంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. మంగపేట మండలం మల్లూరులోనూ 20కిపైగా ఇళ్లలోకి వరద చేరింది. వాజేడు మండలం ముర్మూరు కాలనీలో 20 మందిని పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ మండలంలోని పెదగొల్లగూడెంలో పిడుగుపాటుతో పేరూరుకు చెందిన తోటపల్లి వేణు(20) మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ వాసి ఎ.నరేష్(30) చేపల వేటకు బూర్కపల్లి వాగులోకి వెళ్లి గల్లంతయ్యారు.

**జలమయమైన కరీంనగర్**

జిల్లా కేంద్రమైన కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఉదయం మూడు గంటలపాటు 7 సెం.మీ. వర్షం కురవడంతో ప్రధాన రహదారులన్నీ చెరువులను తలపించాయి. కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు అవస్థలు పడ్డారు. పోలీసు కమిషనరేట్, రాంనగర్–మంకమ్మతోట, ఆర్టీసీ వర్క్‌షాప్, మంచిర్యాల చౌరస్తా, అలుగునూర్, కమాన్ చౌరస్తా ఇలా ఎక్కడ చూసినా నీళ్లు నిలిచిపోయాయి. బుధవారం రాత్రి కూడా నగరంలో భారీ వర్షం కురిసింది. పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లోనూ కొన్నిచోట్ల వరద ఉద్ధృతి కనిపించింది.

**మూడు రోజులపాటు భారీ వర్షాలు**

గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, భద్రాద్రి–కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది.

శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయి.

శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

**కృష్ణా జలకళ.. గోదారి వెలవెల**

గోదావరి నది బేసిన్‌లోని రిజర్వాయర్లలోకి ప్రవాహం ఆశాజనకంగా లేదు. ఫలితంగా శ్రీరామసాగర్ నుంచి ఎల్లంపల్లి వరకు దాదాపు అన్ని రిజర్వాయర్లలోనూ నాలుగోవంతు నిల్వలు మాత్రమే ఉన్నాయి. కృష్ణా పరీవాహకంలో మాత్రం అన్ని రిజర్వాయర్లు జలకళను సంతరించుకున్నాయి. పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి వరద మళ్లీ పెరుగుతోంది. ఈ నెల 12న 41.3 అడుగుల నీటిమట్టం నమోదైంది. తర్వాత తగ్గుముఖం పట్టి రెండు రోజుల కిందట 12 అడుగులకు చేరింది. కాళేశ్వరం, ఇంద్రావతి నుంచి వరద మళ్లీ వస్తుండటంతో బుధవారం సాయంత్రం 4 గంటలకు నీటిమట్టం 19 అడుగులకు పెరిగింది. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి భారీగా వరద చేరడంతో 15 గేట్లను ఎత్తి.. .32,981 క్యూసెక్కుల నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. దుమ్ముగూడెం మండలం పర్ణశాల రామాలయం వద్ద సీతమ్మ నారచీరల ప్రాంతం నీట మునిగింది.

# నిన్న కల్తీ కల్లు.. నేడు కల్తీ మద్యం

-మొదటిపేజీ తరువాయి




ఎత్తున కల్తీ మద్యం తయారీ కేంద్రం గుట్టు రట్టయిన నేపథ్యంలో.. ఇప్పుడు ఎక్సైజ్ శాఖ అధికారులు ఈ తరహా దందాపై దృష్టిసారించారు. మేళ్లచెరువు రైస్ మిల్లులో 8 నెలలుగా కల్తీ మద్యం తయారవుతున్నట్లు అధికారులు తేల్చారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫ్యూరియస్ లిక్కర్ దందా నడిపి, అక్రమార్జనకు పాల్పడిన ముఠాలోని కొందరు తెలంగాణకు మకాం మార్చారు. వారి నుంచి 38 కార్టన్ల ఎంసీ విస్కీ క్వార్టర్ సీసాలు, 11,800 ఖాళీ బాటిళ్లు, 42.8 కిలోల మూతలు, 7,814 లేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై ఎక్సైజ్‌శాఖ అధికారులు విచారణ జరపగా.. హైదరాబాద్ శివార్లలోని ఓ ఫార్మా కంపెనీ నుంచి రెక్టిఫైడ్ స్పిరిట్‌ను కొనుగోలు చేసి.. కల్తీ మద్యం తయారు చేసినట్లు తేలింది. అలా తయారు చేసిన మద్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని బెల్టు షాపుల ద్వారా విక్రయిస్తున్నారు. గతంలోనూ ఇబ్రహీంపట్నం, భువనగిరి, రామన్నపేట, నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో రాయల్‌స్టాగ్ విస్కీ తాగిన వారికి కడుపు నొప్పి వచ్చిందనే ఫిర్యాదులపై ఎక్సైజ్‌శాఖ ప్రత్యేక కమిటీ వేసి, విచారణ జరిపితే.. ఒడిసాలోని టోంగ్ జిల్లాలోని కల్తీ మద్యం తయారీ యూనిట్ ద్వారా రాష్ట్రానికి ఆ సరుకు వచ్చినట్లు తేల్చారు.

**ఫార్మా కంపెనీల నుంచి..**

మెదక్, సంగారెడ్డి, రాంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఎక్సైజ్‌శాఖ లైసెన్సులు జారీచేసిన పది దాకా డిస్టిలరీస్ పరిశ్రమలున్నాయి. వాటిల్లో తయారైన రెక్టిఫైడ్ స్పిరిట్‌ను ఫార్మా కంపెనీలు కొనుగోలు చేస్తాయి. ఆ స్పిరిట్ కేటాయింపు, రవాణా అంతా ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షణలోనే జరగాలి. కానీ.. కొవిడ్ కల్లోలం సమయంలో శానిటైజర్ల అవసరం పెరగడంతో.. వాటి తయారీకి కోటాకు మించి స్పిరిట్‌ను ఫార్మా పరిశ్రమలకు కేటాయించారు. దీంతో కొన్ని కంపెనీలు లెక్కాపత్రం లేకుండా స్పిరిట్‌ను తరలించుకుపోతున్నాయి. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పలు పరిశ్రమల నిర్వాహకులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. వాస్తవానికి రెక్టిఫైడ్ స్పిరిట్ అనేది తాగడానికి ఉపయోగపడకుండా ఉండేందుకు అందులో బెంజిన్ అనే విషపూరిత రసాయనాన్ని కలిపి.. దానిని పరిశ్రమల అవసరాలకు వినియోగించుకునేలా పంపుతారు. 80% రెక్టిఫైడ్ స్పిరిట్‌ను లిక్కర్ తయారీలో రా మెటీరియల్‌గా వాడతారు. దాన్ని శుద్ధీకరించి, ఫ్యూజల్ ఆయిల్, ఆల్డిహైడ్స్, మిథనాల్‌లను తొలగించిన తర్వాత ఎగ్రస్టా న్యూట్రిన్ ఆల్కహాల్(ఈఎన్ఏ) తయారవుతుంది. దీన్నుంచి లిక్కర్ తయారవుతుంది. అయితే.. అక్రమార్కులు రెక్టిఫైడ్ స్పిరిట్‌ను కొనుగోలు చేసి, నీళ్లు కలిపి.. కల్తీ మద్యాన్ని తయారు చేస్తున్నారు.

# పట్టువీడని ప్రతిపక్షాలు

న్యూఢిల్లీ



పార్లమెంట్ ఉభయ సభల్లో వరుసగా మూడో రోజు బుధవారం సైతం విపక్షాల ఆందోళనలు, నిరసనలు, నినాదాలు కొనసాగాయి. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ముందు కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఢిల్లీలో మురికివాడల కూల్చివేత, బెంగాలీ వలస కార్మికుల పట్ల వివక్ష వంటి అంశాలపై వెంటనే చర్చ చేపట్టాలని ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. సభకు సహకరించాలని కేంద్రం పదేపదే విజ్ఞప్తి చేసినా వినిపించుకోకపోవడంతో లోక్‌సభ, రాజ్యసభ పలుమార్లు వాయిదా పడ్డాయి. ఉభయ సభల్లో ఎలాంటి కార్యకలాపాలు జరగలేదు. బుధవారం ఉదయం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే విపక్ష ఎంపీలు బిగ్గరగా నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకు దిగారు. వెల్‌లోకి దూసుకొచ్చి ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నాయి. వారిపై స్పీకర్ ఓం బిర్లా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "సభలో ఎంపీలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రజల ఆకాంక్షలను వెల్లడించాలి. ఇలా నిరసనలతో సభా కార్యక్రమాలను అడ్డుకోవడం సరైంది కాదు. ఇది పార్లమెంటరీ విధానం కాదు. ఎంపీల ప్రవర్తనను దేశమొత్తం గమనిస్తోంది. సభా మర్యాదను కాపాడండి. వీధుల్లో చేయాల్సిన ప్రదర్శనలు సభలో చేస్తున్నారు. ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించే సభ్యులపై నిర్ణయాత్మక చర్య తీసుకోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. అయినా విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో సభ తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు, తర్వాత మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. సభ పునఃప్రారంభమైన తర్వాత కూడా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు.

**రాజ్యసభలోనూ అదే తీరు**

రాజ్యసభలోనూ అదే పరిస్థితి పునరావృతమైంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సహా పలు కీలక అంశాలపై చర్చకు ఇచ్చిన వాయిదా తీర్మానాలను డిప్యూటీ చైర్మన్ హరివంశ్ తిరస్కరించడంతో విపక్షాలు ఆందోళనకు దిగాయి. సభను సజావుగా కొనసాగించేందుకు సహకరించాలని కోరినా విపక్షాలు వినిపించుకోలేదు. దాంతో సభ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. మళ్లీ ప్రారంభమయ్యాక ప్రశ్నోత్తరాలు చేపట్టినా విపక్షాల ఆందోళన, నిరసనలతో 2 గంటల వరకు, తర్వాత గురువారానికి వాయిదా పడింది.

**నల్ల దుస్తులతో నిరసన**

తమ డిమాండ్లపై పార్లమెంట్‌లో చర్చ చేపట్టాల్సిందేనని తేల్చిచెబుతూ విపక్ష 'ఇండియా' కూటమి ఎంపీలు పార్లమెంట్ మకరద్వారం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ సహా కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన(ఉద్ధవ్), జేఎంఎం, ఆర్‌జేడీ, వామపక్ష పార్టీల ఎంపీలు పాల్గొన్నారు. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి', 'ఓటు బందీని ఆపండి' అంటూ నినాదాలతో హోరెత్తించారు. చాలామంది ఎంపీలు నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తంచేశారు.

**ఆపరేషన్ సిందూర్‌పై 28న ప్రత్యేక చర్చ**

ప్రతిపక్షాల డిమాండ్ మేరకు 'ఆపరేషన్ సిందూర్'పై పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చకు రంగం సిద్ధమవుతోంది. ఈ నెల 28న లోక్‌సభలో, 29న రాజ్యసభలో చర్చ జరిగే అవకాశం ఉంది. దిగువ సభలో ఈ అంశంపై 16 గంటలపాటు చర్చ జరపడానికి ఈ నెల 21న జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటీ(బీఏసీ) సమావేశంలో కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. బుధవారం జరిగిన రాజ్యసభ బీఏసీ సమావేశంలోనూ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా వివరణ ఇవ్వాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణలో భారత సైన్యం దాదాపు ఆరు యుద్ధ విమానాలు కోల్పోయిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో వాస్తవాలు బహిర్గతం చేయాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో తొలుత లోక్‌సభలో సుదీర్ఘంగా చర్చ జరుగుతుందని, ఆ తర్వాత రాజ్యసభలో చర్చ ప్రారంభిస్తారని అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే, చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇస్తారా? లేదా? అనేదానిపై స్పష్టత ఇవ్వలేదు. బుధవారం విదేశీ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మోదీ ఈనెల 28వ తేదీ కల్లా స్వదేశానికి తిరిగివస్తారు.

# రేసులో ఆరుగురు?

జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఖాళీ అయిన ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఈ రేసులో ప్రధానంగా ఆరుగురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో సీఎం, గవర్నర్లు, ఎంపీలున్నారు. ఈ ఏడాది అక్టోబరు, నవంబరులో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఉప రాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని మొదటగా పరిశీలించేది బిహార్ నుంచే అన్న ఉహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా మూడు పేర్లు వినిపిస్తున్నాయి. సీఎం నీతీశ్ కుమార్, జేడీయూ ఎంపీ, ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌తోపాటు బిహార్ గవర్నర్‌గా ఉన్న ఆరిఫ్ మహమ్మద్ ఖాన్. వీరిలో ఒకరికి పదవి దక్కొచ్చనే ప్రచారం జరుగుతోంది.

ఉప రాష్ట్రపతి అభ్యర్థి రేసులో నీతీశ్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆశ్చర్యకరంగా బిహార్‌కు చెందిన భాజపా ముఖ్య నేతలు ఆయనను ఉప రాష్ట్రపతి చేయాలని బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఈ ఆఫర్‌ను నీతీశ్ అంగీకరించే అవకాశాలు చాలా తక్కువే. కానీ నీతీశ్ రాష్ట్ర రాజకీయాల్లో ఉండగా భాజపా అభ్యర్థి సీఎం కావడం అసాధ్యం. అందుకే నీతీశ్‌ను ఒప్పించేందుకు భాజపా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇందుకోసం నీతీశ్‌ను ఉప రాష్ట్రపతి చేసి, ఆయన కుమారుడు నిశాంత్ కుమార్‌ను డిప్యూటీ సీఎం చేసే అవకాశాలూ లేకపోలేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బిహార్‌లోని బీసీ, ఈబీసీ వర్గాల ఓటర్లు ఎన్‌డీఏ కూటమి వైపు మొగ్గడానికి ప్రధాన కారకుడు నీతీశ్ కుమార్ అని, ఎన్నికల ముంగిట ఆయన్ను బలవంతంగా దూరం చేసుకోవడానికి ఆ కూటమి అస్సలు సాహసించదని ఇంకొందరు పరిశీలకులు తెలిపారు.

జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్ ఉప రాష్ట్రపతి రేసులో ఉన్నారు. జేడీయూ ఎంపీ కావడం ఆయనకు కలిసివచ్చే అంశం. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హరివంశ్ అత్యంత సన్నిహితంగా ఉంటారు.

కేంద్ర ప్రభుత్వానికి విధేయులుగా ఉన్న పలువురు గవర్నర్ల పేర్లను ఉప రాష్ట్రపతి పదవికి పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ కేటగిరీ నుంచి ప్రముఖంగా వినిపిస్తున్న పేరు ఆరిఫ్ మహ్మద్ ఖాన్. ఈయన ప్రస్తుతం బిహార్ గవర్నర్‌గా ఉన్నారు. హిందూ పురాణాలు, గ్రంథాలపై అవగాహన కలిగిన పండితుడిగా ఆరిఫ్‌కు భాజపాలో మంచి గుర్తింపు ఉంది. ముస్లిం వర్గానికి చెందిన ఆయనను ఉప రాష్ట్రపతి చేస్తే.. ముస్లిం ఓటర్లు పెద్ద సంఖ్యలో ఉన్న బిహార్‌లో కలిసొస్తుందనే అంచనాతో ఎన్‌డీఏ కూటమి పెద్దలు ఉన్నారని అంటున్నారు. అయితే ఆర్జేడీ అధినేత లాలూతో ఆరిఫ్‌కు సాన్నిహిత్యం ఉంది.

ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని ముప్పుతిప్పలు పెట్టిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను ఉప రాష్ట్రపతి పదవికి పరిశీలిస్తారనే అంచనాలున్నాయి.

జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న మనోజ్ సిన్హా పేరూ తెరపైకి వస్తోంది. ఆయన కశ్మీరు పాలనలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టు 6తో ముగియనుంది.

ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో భాజపా అనూహ్య నిర్ణయం తీసుకునే అవకాశాలూ లేకపోలేదంటున్నారు. కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచిన సీనియర్ నేత శశి థరూర్ పేరునూ ప్రధాని మోదీ పరిశీలించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న శశి థరూర్.. త్వరలోనే భాజపాలో చేరతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.

**ధన్‌ఖడ్ రాజీనామాపై అనుమానాలెన్నో..**

**- ప్రభుత్వం వివరణ ఇవ్వాలి: ఖర్గే**

ఉప రాష్ట్రపతి పదవికి ధన్‌ఖడ్ రాజీనామా అనుమానాస్పదంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండు చేశారు. భాజపా, ఆరెస్సెస్ నేతల కంటే ఎక్కువగా కాషాయ వర్గానికి మద్దతు పలికే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం విచిత్రమని వ్యాఖ్యానించారు. 'ఆయన ఎందుకు రాజీనామా చేశారనే దానిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. కారణాలేంటో చెప్పాలి. దాని వెనుకున్న రహస్యమేంటి.. మాకేదో అనుమానంగా ఉంది (దాల్ మే కుచ్ కాలా హై). ఆయన ఆరోగ్యంగానే కనిపిస్తున్నారు. మాటతీరూ బాగానే ఉంది. అయినా ఏం జరిగింది..' అని ఖర్గే ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆరెస్సెస్ చీఫ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. 'తొలి ప్రధాని నెహ్రూ డిస్కవరీ ఆఫ్ ఇండియా రాశారు. వారు దానిని తిరస్కరించారు. మన ప్రొఫెసర్లు రాసిన చరిత్రనూ తిరస్కరిస్తున్నారు. దేశ చరిత్ర కంటే వారి చరిత్ర భిన్నమైంది' అని వ్యాఖ్యానించారు.

## 'స్థానిక' రిజర్వేషన్ల పెంపుపై తొలగని సందిగ్ధత

-మొదటిపేజీ తరువాయి

ఆసక్తికరంగా మారింది. అయితే ఇందుకు వీలుగా గత ప్రభుత్వం చేసిన పంచాయతీరాజ్ చట్టం%-%2018ని సవరిస్తూ, కాంగ్రెస్ సర్కార్ తాజాగా ముసాయిదా ఆర్డినెన్స్‌ను ఆమోదించడం తెలిసిందే కాగా..ఇప్పుడు ఆ ఆర్డినెన్స్ ఏమైందనే ప్రశ్నలు ముందుకు వస్తున్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఆర్డినెన్స్ ఇంకా రాజ్‌భవన్‌కే చేరలేదనే చర్చ అధికార వర్గాల్లో సాగుతోంది. మరోవైపు గవర్నర్ న్యాయ సలహా కోరినట్టు, అడ్వకేట్ జనరల్‌ని పిలిపించి 50 శాతానికి మించి రిజర్వేషన్ల పెంపుదలకు ఏ మేరకు అవకాశం ఉందని అడిగినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో వాస్తవంగా ఆర్డినెన్స్ పరిస్థితి ఏంటి? ఎక్కడుంది? అనే సందిగ్ధత ఏర్పడింది.

**ఎన్నికలపై నేతల్లో ఉత్కంఠ**

హైకోర్టు ఆదేశాల మేరు సెప్టెంబర్ 30లోగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ సహా అన్ని రాజకీయ పక్షాల్లో, పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్న నేతల్లో ఉత్కంఠ నెలకొంది. గతంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు, జెడ్పీ చైర్‌పర్సన్ల రిజర్వేషన్లు రెండు టర్మ్‌ల పాటు ఉండగా...ఇప్పుడు ఒక్కసారికే పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు జెడ్పీపీలు 31కే (మేడ్చల్ మల్కాజిగిరి జడ్పీపీ కనుమరుగు) పరిమితం కావడం, మేడ్చల్ జిల్లాతో పాటు పలు జిల్లాల్లోని పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు సమీపంలోని మున్సిపాలిటీల్లో విలీనం లేదా కొత్త పురపాలికల ఏర్పాటు వంటి వాటితో రిజర్వేషన్లలో మార్పులు చోటు చేసుకోనున్నాయి.

**ఎన్నికల ఏర్పాట్లలో పీఆర్‌శాఖ, ఎస్ఈసీ బిజీ బీజీ...**

రిజర్వేషన్ల పెంపుదల ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొంది, స్థానిక సంస్థల ఎన్నికల తేదీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు నిర్ణయం తీసుకున్నా..ఆ వెంటనే కార్య రంగంలోకి దూకేలా పంచాయతీరాజ్ శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సన్నద్ధమౌతున్నాయి. ఈ ఎన్నికలకు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లలో పీఆర్‌ఆర్‌డీ అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాలను సరిపోల్చుతూ గ్రామాల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను కార్యదర్శులు ఇప్పటికే రూపొందించారు. ఈ జాబితాలను ఎస్ఈసీ వెబ్‌సైట్‌లోనూ రిజిష్టర్ అయ్యాయి. ఇదిలా ఉంటే..స్థానిక ఎన్నికల నిర్వహణకు జిల్లా స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్లను ఎస్ఈసీ ఆదేశించింది. ఈ ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలకు సంబంధించి నిర్దేశిత ఫార్మాట్లలో వివరాలు పంపించాలని సూచించింది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున కలెక్టర్లు సంసిద్ధంగా ఉండాలని స్పష్టం చేసింది. జిల్లాల్లోని పరిస్థితులు, శాంతిభద్రతల సమస్యలు, తదితరాల ప్రాతిపదికన రెండు లేదా మూడుదశల్లో ఎన్నికల నిర్వహణపై అవపరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరింది. ఒక మండలంలోని అన్ని పంచాయతీలకు ఒకేదశలో ఎన్నికల జరిపేలా చూడాలని పేర్కొంది. కొన్ని మున్సిపాలిటీల్లో గ్రామాల విలీనం నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో కొత్తగా పోలింగ్ స్టేషన్లజాబితాలను సిద్ధం చేసి పంపించాలని ఎస్ఈసీ సూచించింది.

## ట్రంప్ వ్యాఖ్యలపై మౌనమెందుకు?

న్యూఢిల్లీ

భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణకు తానే మధ్యవర్తిత్వం వహించానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్నా, ప్రధాని నరేంద్ర మోదీ దానిపై ఎందుకు నోరు విప్పడం లేదని లోక్‌సభ ప్రతిపక్షనాయకుడు రాహుల్‌గాంధీ ప్రశ్నించారు."కాల్పుల విరమణ ఒప్పందం తానే కుదిర్చానని ట్రంప్ ఇప్పటికో 25 సార్లు చెప్పారు. అసలు మనదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చడానికి ట్రంప్ ఎవరు? అది ఆయన పని కాదు. అయినా.. ప్రధాని ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదు"అని ఆయన మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ పట్ల పరస్పర వైరుధ్య వ్యాఖ్యలు చేయడాన్ని రాహుల్ ఎత్తి చూపారు. 'ఒకవైపు ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది అంటున్నారు, మరోవైపు, విజయం సాధించామంటున్నారు. అది కొనసాగుతోందా? లేదా ముగిసిందా? మరోవైపు ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని ట్రంప్ చెబుతున్నారు. కాబట్టి 'కుచ్ తో దాల్ మే కాలా హై నా'(ఏదో తేడాగా ఉంది)'అని రాహుల్ అనుమానం వ్యక్తం చేశారు. బుధవారం న్యూయార్క్‌లో జరిగిన ఓ సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ, భారత్%-%పాక్‌ల మధ్య పెద్ద యుద్ధాన్ని తానే నిరోధించానని పునరుద్ఘాటించడాన్ని రాహుల్ ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత విదేశాంగ విధానం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రపంచ వేదికపై భారత్‌ను ఒంటరి చేస్తోందని ఆరోపించారు. ట్రంప్ వాదన కారణంగానే ప్రధాని మోదీ పార్లమెంటుకు దూరంగా ఉంటున్నారన్నారు.

**ఓటర్ల జాబితా సవరణ ఎన్నికల మోసం..**

బీహార్‌లో పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా సవరణను కూడా రాహుల్ తీవ్రంగా విమర్శించారు. ప్రక్రియను బీజేపీ ఎన్నికల మోసంగా ఆయన అభివర్ణించారు. 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడానికి బీజేపీ ఓటర్ల జాబితాను తారుమారు చేసిందని గుర్తు చేశారు. 'బిహార్‌లో 52 లక్షల మంది మాత్రమే కాదు. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ మోసం చేశారు. ఓటర్ల జాబితాను చూపించమని ఈసీని అడిగితే నిరాకరించింది. వీడియోగ్రఫీ గురించి అడిగితే నియమాలను మార్చేసింది. మహారాష్ట్రలో 1 కోటి మంది కొత్త ఓటర్లను చేర్చారు. కర్ణాటకలో భారీ మోసాన్ని బయటపెట్టి.. ఎన్నికల కమిషన్ ముందుంచాం. తమ ఆటలు ఇక చెల్లవని తెలిసి ఓటర్లను తొలగించారు'అని ఆరోపించారు. రాహుల్ వ్యాఖ్యలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్ సమర్థించారు. కీలకమైన విషయాలపై చర్చించేందుకు మోదీ నిరాకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'ట్రంప్ తన కాల్పుల విరమణ ప్రకటనతో రజతోత్సవం జరుపుకుంటున్న సమయంలో, ప్రధానమంత్రి పూర్తిగా మౌనంగా ఉన్నారు. విదేశాలకు వెళ్లడానికి, స్వదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను అస్థిరపరచడానికి మాత్రమే సమయం వెతుక్కుంటున్నారు'అని ఆయన ఎక్స్‌లో ఎద్దేవా చేశారు.

## మిగ్ స్థానంలో తేజస్

శత్రుసేనల గుండెల్లో భయం పుట్టిస్తూ, భారత వాయుసేనకు ఆరు దశాబ్దాలపాటు సేవలందించిన, ఘన చరిత గల మిగ్%-%21 యుద్ధవిమానాల స్థానంలో అధునాతన తేజస్ ఎంకే%-%1ఏ తేలికపాటి యుద్ధవిమానాలను విధుల్లోకి తీసుకోవాలని భారతవాయుసేన నిర్ణయించింది. సెప్టెంబర్‌లో మిగ్%-%21 యుద్ధవిమానాలకు వాయుసేన వీడ్కోలు పలకనుంది. సెప్టెంబర్ 19న చండీగఢ్‌లోని వైమానిక స్థావరంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో వీటి సేవలకు లాంఛనంగా స్వస్తిపలకనున్నట్లు ఇప్పటికే వాయుసేన ఒక ప్రకటనలో పేర్కొంది. చండీగఢ్ ఎయిర్‌బేస్‌లోనూ మిగ్%-%21 యుద్ధవిమానాలు విధుల్లో ఉన్న విషయం విదితమే. ఇకమీదటా వీటి బాధ్యతలను తేజస్ తమ భుజస్కంధాలపై మోయనున్నాయి. అమెరికాలోని జనరల్ ఎలక్ట్రిక్(జీఈ) ఎఫ్404 అత్యంత శక్తివంతమైన ఇంజిన్ అమర్చిన తేజస్ 4.5 తరం అధునాతన యుద్ధవిమానం. పూర్తి స్వదేశీ సాంకేతికతతో రూపుదిద్దుకున్న తేలికపాటి యుద్ధవిమానంగానూ ఇది రికార్డులకెక్కింది. ప్రస్తుతం రెండు మాత్రమే మిగ్%-%21 స్క్వాడ్రాన్‌లు విధుల్లో ఉన్నాయి. ఇందులో మొత్తంగా 36 మిగ్ విమానాలు ఉన్నాయి. రాజస్థాన్‌లోని నాల్ ఎయిర్‌బేస్‌లోనూ మిగ్%-%21 విమానాలు విధులు నిర్వర్తిస్తున్నాయి.

**1963లో మొదలైన మిగ్ ప్రస్థానం**

ఒక్కటే ఇంజిన్, ఒక్కటే పైలట్ సీటుతో రూపుదిద్దుకున్న బహుళ ప్రయోజన మిగ్%-%21 యుద్ధవిమానాలను భారతసైన్యం తొలిసారిగా 1963లో తమ దళాల్లోకి తీసుకుంది. భూతలం మీది లక్ష్యాలను చేధించేందుకు ప్రధానంగా దీనిని వినియోగించారు. నాటి సోవియట్ యూనియన్‌లోని మికోయన్%-%గురేవిచ్ డిజైన్ బ్యూరో(ఒకేబీ) దీని డిజైన్‌ను అభివృద్ధిచేసింది. 1965లో ఇండో%-%పాకిస్తాన్ యుద్ధం, 1999 కార్గిల్ యుద్ధం, 1971లో బంగ్లాదేశ్ విమోచన యుద్ధంలో మిగ్%-%21 యుద్ధవిమానాలు కీలకపాత్ర పోషించాయి. పాకిస్తాన్‌లోని బాలాకోట్‌లో భారత వాయుసేన జరిపిన సర్జికల్ స్ట్రైక్‌లోనూ మిగ్ విమానాలు దాడులచేశాయి. గగనతలంలో శత్రువిమానాలతో పోరులో పాకిస్తాన్‌కు చెందిన అత్యంత అధునాతన ఎఫ్%-%16 యుద్ధవిమానాన్ని భారత వింగ్ కమాండర్ అభినందన్ వర్ధమాన్ ఈ మిగ్%-%21 నడుపుతూనే బాంబులతో నేలకూల్చి మిగ్ సత్తాను చాటారు. దాంతో ఆనాడు మరోసారి మిగ్‌ల శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి తెలిశాయి.

**విమర్శలకూ కేంద్రబిందువుగా..**

కీర్తితోపాటు అపకీర్తిని మిగ్ విమానాలు భారీగా మూటగట్టుకున్నాయి. ఎన్నో విమానాలు సాంకేతిక సమస్యలతో కుప్పకూలాయి. ఎంతో ప్రతిభావంతులైన పైలట్లు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పైలట్ల మరణాలతో వారి సతీమణులను వితంతువులుగా మార్చే క్రతువులో మిగ్‌లు బిజీగా మారాయని గతంలో తీవ్ర విమర్శలు వచ్చాయి. గగనతలంలో విధి నిర్వహణలో ఇప్పటిదాకా ఏకంగా 500 మిగ్ విమానాలు కుప్పకూలినట్లు, 170 మందికిపైగా పైలట్లు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారిక గణాంకాలే చెబుతున్నాయి.

**ఆధునిక పంతాలో వాయుసేన**

కాలంచెల్లిన విమానాల స్థానంలో సమకాలీన అవసరాలు తీర్చే ఆధునిక సాంకేతికత దన్నుతో గగనతలాన్ని ఏలా కొత్త విమానాలను రంగంలోకి దింపాలని వాయుసేన గతంలోనే నిర్ణయించింది. అందులోభాగంగానే హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారీ తేలికపాటి యుద్ధవిమానం(ఎల్‌సీఏ) రకం తేజస్‌ను వాయుసేనలోకి తీసుకుంటున్నారు. ఇజ్రాయెల్ తయారీ ఈఎల్/ఎం 2025 ఏసా రాడార్, కొత్తతరం ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, జామర్, నేరుగా కనిపించంత దూరంలో ఉన్న లక్ష్యాన్ని సైతం చేధించే సత్తాతో కొత్త విమానాన్ని వాయుసేన రంగంలోకి దింపుతోంది. పాతకాలంనాటి మెకానికల్ ఫ్లైట్ కంట్రోలర్‌లకు బదులుగా ఎలక్ట్రానిక్ ఇంటర్‌ఫేజ్ కంట్రోల్ కంప్యూటర్ సదుపాయాలు తేజస్‌లో ఉన్నాయి. మొత్తంగా తొమ్మిది వేర్వేరు రకాలైన ఆయుధాలను ఇది ప్రయోగించగలదు. ఇజ్రాయెల్ తయారీ డెర్బీ క్షిపణులతోపాటు దేశీయంగా తయారైన అస్త్ర మిస్సైల్‌ను తేజస్ సునాయసంగా ప్రయోగించగలదు. దీనికి రిపేర్లు చేయడం కూడా చాలా సులువు. గగనతల రక్షణతోపాటు నిఘా, దాడి వ్యవస్థలు ఇందులో ఉన్నాయి.

**48వేల కోట్ల డీల్**

తేజస్ ఎంకే%-%1ఏ రకం 83 విమానాలను తయారుచేసి సరఫరాచేసేందుకు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ సంస్థతో భారత రక్షణ మంత్రిత్వ శాఖ రూ.48,000 కోట్ల ఒప్పందాన్ని 2021 ఫిబ్రవరిలోనే కుదుర్చుకుంది. ఇవిగాక మరో 97 యుద్ధవిమానాల కొనుగోలు కోసం ప్రభుత్వం రూ. 67,000 కోట్లు ఖర్చుచేసేందుకు సిద్ధపడింది. అయితే తేజస్‌లో అమర్చేందుకు కావాల్సిన జీఈ ఎఫ్404 రకం 99 ఇంజిన్ల కొనుగోలు కోసం అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్‌తో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ రూ.5,375 కోట్ల విలువైన ఒక ఒప్పందాన్ని 2021 ఆగస్టులోనే కుదుర్చుకుంది. ఏడాది ఆలస్యంగా ఇవి సంస్థకు అందాయి. తొలి దశలో 12 తేజస్ విమానాలను వాయుసేనలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది. విదేశీ ఇంజిన్‌ను చెక్‌చేసి, ప్రధాన బాడీకి బిగించి, మళ్లీ తనిఖీచేయడం సుదీర్ఘప్రక్రియ. అందుకే తేజస్‌ల తుది డెలివరీ ఆలస్యమవుతోంది.

# విశ్వనరుడు గుర్రం జాషువా

ఒక అంటరాని వాడు, పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువు తున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే, క్రైస్తవుడై వుండి హిందూ నాటకాలు రాసి హిందూ మత ప్రచారానికి తోడ్పడు తున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైనాడు జాషువా. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత వివక్ష. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని, అవ హేళనల్ని, ఛీత్కారాలను ఎదుర్కొన్నాడు. చిన్నతనం నుంచే తిరగబడే తత్త్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగ చిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం, లలిత కళల పట్ల ఆసక్తి పెంచు కొన్నాడు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరి కొందరు జాషువాను కులం పేరుతో తీవ్రంగా అవమానించారు. జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కులం తెలుసుకొని అవమానించినా, ఆవేదనకు లోనైనా, నిరుత్సాహ పడక, "కళకు కుల మతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు. "విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటాడు. పుట్టుకతో దళితుడైనా, పట్టుదలతో కవిశేఖరుడై, నవయుగ కవిచక్రవర్తి, తమ కవితా ప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి జాషువా. ఆయన సమకాలీన కవిత్వ ఒరవడి యైన భావ కవిత్వపు రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు. జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించాడు. తండ్రి యాదవులు, తల్లి మాదిగ. మూఢాచారాలతో నిండిన నాటి సమాజంలో అవమానాలకు లోనైనాడు. అయినా జాషువా ఊరుకొనే వాడు కాదు, తిరగబడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసుకున్నాడు. అయినా ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. తర్వాత రాజమండ్రి వెళ్ళి 1915–16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పని చేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957–59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పని చేసాడు. చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బాల్య స్నేహితుడూ, తరువాతి కాలంలో రచయితా అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం,రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు. కళకు కులమతాలున్నాయా? అంటూ జాషువా ప్రశ్నిస్తూ "నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి, రూపు రేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీభీ యన్నవారే, మీదేకుల మన్న ప్రశ్న వెలయించి, చివాలున లేచిపోవుచో బాకున గ్రుమ్మినట్లగున్ పార్థివ చంద్ర! వచింప సిగ్గగన్!" అంటూ వెంకటిగిరి రాజా గారికి తన ఆవేదన



చెప్పుకున్నాడు. "కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి పంజరాన గట్టు వడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను'. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు. జాషువా, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. అగ్రవర్ణ దురహంకారాలను చవి చూసిన జాషువా సౌమ్య పదజాలం తోనే వాటిని ఎదిరించాడు. ఓ సందర్భంలో ఆయనే చెప్పినట్లు "నాకు గురువులు ఇద్దరు...పేదరికం, కులమత బేధం. ఒకటి సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచింది. "ఆయన కవిగా, వ్యక్తిగా విరాట్రూప ప్రదర్శనకు నేపథ్యాలు. ఆయన
క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. బాల్య స్నేహితుడు, తరువాతి కాలంలో రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, కుమార సంభవం, రఘు వంశం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు వ్రాశాడు. వాటిలో ప్రముఖమైనవి...క్రీస్తుచరిత్ర , గబ్బిలం, పిరదౌసి, రుక్మిణీ కళ్యాణం, శ్మశాన వాటిక, వివేకానంద, జేబున్నీసా, నాగార్జున సాగరం, కాందిశీకుడు. 'నా కథ' పేరుతో ఆత్మకథను కూడా వ్రాసు కున్నారు. ఆయన మనో భావాన్ని దళిత యువకుడి ద్వారా చక్కగా చెప్పాడు."వాని నుద్ధరించు భగవంతుడే లేడు, మనుజెడెట్లు వాని గనికరించు, వాడు జేసికొన్న పాపకారణ మేమో యింత వరకు వాని కెరుకలేదు.""ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి యినుపగజ్జెల తల్లి జీవనము సేయు, గసరి బుసకొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు". ఇలా చెప్పుకుంటూ పోతే, ప్రతి పద్యాన్ని ఉదహరించ వచ్చు."సుకవి జీవించు ప్రజల నాల్కల యందు" అనే ఈ పద్యంలో కవిలోకానికి జాషువా సముచిత స్థానం కల్పించాడు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి, జాషువా కాలికి గండ పెండేరం తొడిగి "ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను" అన్నాడు. అది తనకు లభించిన "అత్యున్నత పురస్కారం"గా జాషువా భావించాడు.1964లో క్రీస్తు చరిత్రకు "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు" లభించగా, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా నియమితుడయ్యాడు. 1970లో ఆంధ్ర విశ్వ విద్యాలయము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది.విశ్వనాథ సత్యనారాయణ, జాషువా ఒక మధుర కవి అని, ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో శారదాదేవి అనుగ్రహం చేత లభించిందని అన్నాడు. "ఆయన వ్రాసిన శిశువు (పాపాయి) అనే ఖండికను ఘంటసాల అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంలో ఈ పాట రికార్డింగ్ జరిగే సమయంలో జాషువా, ఘంటసాల యింటికి వెళ్ళి, బయట అరుగు మీద కూర్చున్నారట. ఘంటసాల, బయటకు వచ్చి, "ఏమిటండీ! బయటనే కూర్చున్నారు" అని అడిగితే, "నేను అంటరాని కులమునకు చెందిన వాడను, మీరు బ్రాహ్మణులు, మీ అనుమతి లేకుండా లోపలి ఎలా రాగలను?" అన్నారట జాషువా. అందుకు, ఘంటసాల "నాకు అటువంటి పట్టింపులు లేవు, మీరు స్వేచ్ఛగా లోపలి రావచ్చు. పైగా మీరు సరస్వతీ పుత్రులు. మీరు అంటరాని వారైతే, సరస్వతీ దేవి కూడా అంటరానిదనే కదా అర్థం!" అని చెప్పియింటి లోకి సాదరంగా తీసుకొని వెళ్ళి, తన సహృదయాన్ని చాటుకొన్న ధన్యజీవి ఘంటసాల. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ – నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధ డయ్యాడు. "వడగాల్పు నా జీవితమైతే, వెన్నెల నా కవిత్వం" అని జాషువా అన్నది అక్షర సత్యం. "రాజు మరణించె నొక తార రాలిపోయె, సుకవి మరణించె నొక తార గగనమెక్కె, రాజు జీవించు రాతి విగ్రహముల యందు, సుకవి జీవించు ప్రజల నాల్కల యందు". " సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోన గఱగిపోయె ! యిచ్చోటనే భూము లేలు రాజన్యుని యధికార ముద్రిక లంతరించె! యిచ్చోటనే లేంత యిల్లాలి నల్లపూసల సౌరు, గంగలో గలిసిపోయె! యిచ్చోటనే నెట్టి పేరెన్నికం గనుంగొన్న చిత్ర లేఖకుని కుంచియ, నశించె! ఇది పిశాచులతో నిటాలేక్షణుండు గజ్జె గదలించి యాడు రంగస్థలంబునీ ఇది మరణ దూత తీక్షణమౌ దృష్టు లొలయ నవని బాలించు భస్మ సింహాసనంబు". స్మశాన వాటిక లోని ప్రతి పద్యం మన గుండెలను పిండుతుంది. చివరికి జూలై 24, 1971న గుర్రం జాషువా లోకం వదిలి వెళ్ళారు. కాని ఆయన మరణవార్త బయటి ప్రపంచానికి చెప్పని ఇంటి వాతావరణం. అంతిమ యాత్ర అయిన వారు వెంట లేకుండా సాగింది. సమాజం ఆయనను చిన్న చూపు చూసింది, దూరంగా పెట్టిందని మధనపడిన జాషువా చివరి దశలో కుటుంబ సభ్యులు ఆయనను దూరం చేశారు.


# అపర భగీరథుడు ఆర్థర్ కాటన్

"నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహమతిః, స్మరామ్యాంగ్లేయ దేశీయం కాటనుం తం భగీరథం" ఆంధ్ర ప్రదేశ్ లోని ఉభయ గోదావరి నదీ తీర వాసులు గోదావరీ స్నానాల సమయంలో సంకల్పం చేసేప్పుడు పఠించే సాంప్రదాయం ఆచరిస్తారు. అపర భగీరథుడైన ఆంగ్లేయ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ కారణంగా తాము నిత్యం ఉదయాన్నే గోదావరి స్నానమా చరించే భాగ్యం కలిగిందన్నది దాని సారాంశం. కేవలం గోదావరి స్నానమాచరించే అవకాశమే కాదు, తమ జీవితాల్లో సమూల మార్పులకు మూలం ఆర్థర్ కాటన్ ఆలోచనే అని గోదావరి తీర వాసులు నేటికీ విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా ఆయనను నిత్యం తమ పూజా మందిరంలో కొలిచేవాళ్లు, తమ ఇంటి వద్ద, సమీపాలలో కాటన్ మహాశయుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆరాధించేవాళ్లు చాలామంది కనిపిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో అనేక అంశాలలో గోదావరి, కృష్ణా తీరం ముందు ఉండడంలో కాటన్ శ్రమ ఉందని భావించక తప్పదు. కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 – జూలై 24, 1899) బ్రిటిష సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిష భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికాయోగ్యమైన కాలువలు కట్టించడానికి జీవితాన్ని ఫణంగా పెట్టిన మేధావి, కార్యశీలి. కాటన్ 15 ఏళ్ల వయసులో ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంజనీరింగు సర్వీసుల్లో చేరి శిక్షణ పొందారు. 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమితుడైన ఆయన విధి నిర్వహణలో భాగంగా 18 ఏళ్ల వయసులో భారత దేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అక్కడి నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ తరుఫున దక్షిణ భారత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో 1828–29 మధ్య కాలంలో కావేరీ నది వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశారు. కరువు పీడిత ప్రాంతం గోదావరి డెల్టాగా రూపాంతరం చెందడంలో



ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట ప్రధాన పాత్ర పోషించింది. అప్పటి జిల్లా అధికారిగా ఉన్న సర్ హెన్రి మౌంట్ పంపించిన నివేదిక ఆధారంగా ఆనకట్ట నిర్మాణం ఆలోచన తెరమీదకు వచ్చింది. ఆర్థర్ కాటన్ అనే ఇంజనీరుకు సదరు ప్రతిపాదన అప్పగించి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించడంతో ఆయన అందుకు అనువైన ప్రాంతం కోసం సుదీర్ఘ అన్వేషణ చేశారు. అలా 1840లోనే కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఆయన రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అప్పటి మద్రాసు గవర్నరు మార్కస్ ట్వేల్ డేల్ ఆమోదించారు. లండన్‌లోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదానికి పంపించారు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తర్వాత, 1846 ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్టను కాటన్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు లండన్ నుంచి అనుమతి లభించింది. 1847 ఏప్రిల్ నెలలో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనకట్ట నిర్మాణంలో పది వేలమంది కూలీలతో పాటుగా ఐదు వందల మంది వడ్రంగులు, ఐదు వందల మంది కమ్మరులను వినియో గించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి సుమారుగా 6 కి.మీ. వెడల్పు ఉంటుంది. 1847 అగస్టు మూడో వారంలో రైల్వే వ్యాగన్ల ద్వారా ఉక్కు, రాయిని ధవళేశ్వరానికి తరలించారు. దాంతో యంత్ర సామాగ్రితో నిర్మాణపు పనులు ముమ్మర మయ్యాయి. నది ఒడ్డుకు చేర్చిన రాళ్లు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్ కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహుదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు. తర్వాత 1852 గన్నవరం అక్విడక్టు పనులు కూడా కాటన్ ప్రారంభించారు. ఐదేళ్ల లోనే నిర్మాణం జరగడంతో 1852 నాటికి అందుబాటు లోకి వచ్చింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతమున్న సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌కి పూర్వ రూపంగా ఆనకట్ట ఉండేది. అనేక వరదల తాకిడికి ఆనకట్ట దెబ్బ తినడంతో చివరకు 1970వ దశకంలో కొత్తగా బ్యారేజ్ నిర్మాణం చేశారు. 20వ శతాబ్దం తొలినాళ్లలోనే ఆయా ప్రాంతాల్లో వెనువెంటనే ఆరు లక్షల ఎకరాల భూమి సాగు కిందికి రావడం తో పాటు, పారిశ్రామి కాభివృద్ధి, విస్తారంగా పంటలు, రవాణా సదుపాయాలు ధవళేశ్వరం ఆనకట్ట ద్వారా గోదావరి జల ప్రవాహం ద్వారా లభించాయి. కృష్ణానదిపై విజయవాడ వద్ద ఆనకట్టకు ప్రోద్భలం కూడా కాటన్ దే. ఆయన బెంగాల్, ఒడిసా, బీహారు, మొదలైన ప్రాంతాల నదులను మానవ ఉపయోగం చేయడానికి ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు చేశాడు. తెలుగు వారే కాదు తమిళులు, ఒరియాలు, బెంగాలీలు, ఒరియాలు, బీహారీలు మొత్తం భారతీయులే ఆయనకు ఎంతో రుణ పడి ఉంటారు. తమపాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణదాతగా మార్చిన ఆర్థర్ కాటన్... అపర భగీరథునికి, ప్రాతః స్మర స్మరణ చేయడం తప్ప ఏమిచ్చుకో గలరు.

## సిద్ధి అంబర్‌బజార్‌లోని బైతిభవన్‌లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం



**గండిపేట్(సూర్య ప్రతినిధి):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం సిద్ది అంబర్ బజార్ లోని బైతిభవన్ లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గణేష్య సమితి భాగ్యనగర్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, కార్యదర్శి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పాల్గొన్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటయి 46 సంవత్సరాలు కావొస్తుంది 1980లో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్ర పూనా నగరంలో మొట్టమొదటిసారిగా ఈ ఒక్క జాతి సమగ్రతకు సామూహిక గణేష్ నిమజ్జనం పండుగ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వతంత్ర సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బయతిభవన్లో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రతి సంవత్సరం లాగానే ఎంతో సంప్రదాయంగా శోభాయమానంగా అంగరంగ వైభవంగా వినాయక చవితి పండుగ నిర్వహించబోతున్నాం ఆగస్టు 27న వినాయక చవితి, సెప్టెంబర్ 6 తేదీన అనంత చతుర్దశి నిమజ్జనం వరకు ఎంతో క్రమశిక్షణతో మండపాల నిర్వాహకులు నిర్వహించాలని కోరారు. గత సంవత్సరం లక్ష 46 వేల విగ్రహాలు నిమజ్జనం కావడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మరింత ఎక్కువ ఉత్సాహంగా నిర్వాహకులు ఉన్నారన్నారు. అంతేకాకుండా భాగ్యనగరం నిజాం సర్కార్ నుండి విముక్తి చేయబడిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు వేడుకలు సందర్భంగా భాగ్యనగర్ లో మరింత ఐక్యత సోదర భావంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు . రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఏర్పడి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారు అందులో భాగంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి గణేష్ మండపాలు సాంప్రదాయబద్ధంగా ధర్మాన్ని చాటి చెప్పే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధికారులు అన్ని డిపార్ట్మెంట్ల నుండి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఎస్ హెచ్ జీల బలోపేతానికి కృషి

### నార్సింగి మున్సిపల్ కమిషనర్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** నార్సింగి మున్సిపాలిటీలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల బలోపేతానికి తమ వంతుగా కృషి చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ వెల్లడించారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వంద రోజుల ప్రణాళికలో భాగంగా 16 వార్డులో ఉన్న సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలు, ఆర్పీలు, నూతన గ్రూపులు ఏర్పాటు చేయడానికి వార్డు అధికారులు వివరించారు. ప్రతి ఒక్క మహిళ గ్రూప్ నుంచి సెల్ఫ్ హెల్ప్ గ్రూపు ఉత్పత్తులు చేసి ఆయా ప్రదేశాలలో మేళా పెట్టాలని వార్డు అధికారులు ఆర్పీలకు సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా మహిళా గ్రూపుల బలోపేతానికి అన్ని విధాలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు అనూష, మంజుల, టిఎంసి స్వామి, లచ్చిరాం, కంప్యూటర్ ఆపరేటర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ప్రజల సమస్యల పరిష్కరమే ప్రధాన ఎజెండాగా పని చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. బుధవారం సర్కిల్ పరిధిలోని సమస్యలపై జీహెచ్ ఎంసీ, జలమండలి విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై ప్రధానంగా చర్చించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో తలెత్తే డ్రైనేజీ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా డ్రైనేజీ బ్లాక్ అయినా, ఓవర్‌ఫ్లో అయినా, వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అంతేకాకుండా, వివిధ అభివృద్ధి పనులలో పెండింగ్‌లో ఉన్న వర్క్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకు తగ్గట్టుగా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికిరణ్, జలమండలి రాజేంద్రనగర్ మేనేజర్ లక్ష్మి, జీహెచ్‌ఎంసీ ఈఈ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ లో బంద్ విజయవంతం - ఏఐఎస్ఎఫ్

**సంస్థాన్ నారాయణపురం, జూలై 23( ప్రభాత సూర్య):** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ లో భాగంగా సర్వేల్ గ్రామంలో పాఠశాలను అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను, ఎంఈఓ , డీఈవో పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. చాలా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్ రూమ్ లు కూడా సరిగా లేవు. మెస్ చార్జీలు పెంచకపోవడంతో అరకొర నిధులతో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లోపించింది. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచిపోయినా కూడా పాఠశాలలో సమస్యలు పరిష్కరించకపోవడంతో పాఠశాలలన్ని సమస్యలతో సతమతమవుతున్నాయి.
కావున ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టెల ప్రదీప్, నాయకులు పండి నవీన్, కట్టెల నరేష్, కట్టెల సాయి చరణ్, బోయ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి, కూలీ పోరాటాలను ఉధృతం చేస్తాం







**– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య**

**బీబీనగర్, జూలై 23( ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని, కనీస వేతనాలు చట్టం అమలు చేసి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమి, కూలీ పోరాటాలను ఉధృతంగా నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య తెలిపారు. బుధవారం బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుచున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ప్రారంభ సూచికగా సంఘం జెండాను నాగయ్య గారు ఆవిష్కరించన అనంతరం కేరళ మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులో ఒకరైన కామ్రేడ్ వి.ఎస్ అచ్యుతానందన్ మృతికి కమిటీ సంతాపాన్ని తెలియజేసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులను ఉద్దేశించి నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల సంబంధించిన ప్రభుత్వ భూములు లక్షలాదికరాలు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంచడానికి నీటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది అవుతుందో తెలియజేయాలని ప్రశ్నించారు. గత పాలకులు పది సంవత్సరాలు మాటలతో కాలమెల్లదీశారని విమర్శించారు. నేటి ప్రభుత్వము అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో లక్ష మందికి పైగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారందరికీ 120 గజాల స్థలమిచ్చి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. గత 60, 70 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నాగయ్య కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది వ్యవసాయ కార్మికులు పేదలు తమ నివాస ప్రాంతాల్లో సరైన పనులు దొరకక కనీస వేతనం అమలు జరగక నేటికీ వలసలు పోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేసి రోజు కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా విద్యా, వైద్యం అందుబాటులో లేక పేదలు తమ కూలి డబ్బులన్నింటిని వాటికే ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వ రంగంలో కూడా విద్య, వైద్యము అందించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్ రావ్ , మచ్చ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, యస్.డి ఉమర్, మేకల బాబు, బండారి శ్రీరాములు, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ నిరంజన్ కి వినతి పత్రం అందజేసిన

# ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్...




**హైదరాబాద్, జూలై 23( ప్రభాత సూర్య):** విద్యా సంవత్సరం ప్రారంభమై 2నెలలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గురుకుల విద్యా సంస్థలలో అనేక సమస్యలు, విద్యార్థుల ఆత్మహత్యలు, ఫుడుపాయిజన్ తదితర సమస్యల గురించి.

మేము బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యల మీద మీ దృష్టికి తీసుకువచ్చే విషయాలు ఏమనగా, ఈ సంవత్సరం కూడా అనేక మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనేక గురుకులాలలో ఫుడ్పాయిజన్ వలన విద్యార్థులు చనిపోవడం జరుగుతున్నది. అత్యధిక శాతం గురుకులాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు మానసిక ఇబ్బందులతో చదువు మానేయడం లేదా ఆత్మహత్యలకు పూనుకుంటున్నారు. కావున తక్షణమే బీసీ కమీషన్ గురుకులలో సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనే విధంగా మీరు జోక్యం చేసుకోవాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని స్పందించాలని కోరుతున్నాము. ద్వారా అలాగే ప్రతి గురుకులానికి ఒక పేరేంట్స్ కమిటీ అందులో ప్రభుత్వ పరంగ ఒక అధికారిక కమిటిని వేసి ప్రతినెల రెండుసార్లు సమావేశం నిర్వహించి అక్కడి సౌకర్యాలు ఇబ్బందులపై నివేదిక ద్వారా సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని మనవి. అలాగే చనిపోయిన విద్యార్థులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న విద్యార్థులకు తగిన ఆర్థిక సహాయం చేయాలని మీ ద్వారా కోరుతున్నాము.

బీసీ గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా తక్షణమే పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేయాలి

వందలాది మంది విద్యార్థులకు ఒకటి రెండు మూడు బాత్రూములు ఉన్నట్లు గతంలో మా దృష్టికి వచ్చాయి. కావున సరిపడా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి

గురుకులాలు 90% అద్దె భవనాల్లో సరైన సౌకర్యాలు లేని భవనాలు తీసుకోవడం వలన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో అద్దె చెల్లించని ప్రభుత్వాలు భవన యజమానులు తాళాలు వేసుకున్నారు కావున తక్షణమే అద్దెలు చెల్లించి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చేయాలి

ఇంటర్మీడియట్ విద్యా సంవత్సరం ఇప్పటికే జూన్ 2 తారీఖున ప్రారంభం అయిన సందర్భంగా వారికి పాఠ్యపుస్తకాలు అందలేదని మా దృష్టికి వచ్చింది తక్షణమే వారందరికీ పాఠ్యపుస్తకాలు అందించాలి

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టేందుకు చర్యలు తీసుకుంటూనే మంచినీరు సదుపాయం కల్పించేందుకు వాటర్ ప్యూరిఫైయర్లు తగిన రీతిలో ఏర్పాటు చేయాలిఉన్న ఖాళీలను టీచింగ్ నాన్ టీచింగ్ వెంటనే భర్తీ చేయాలి

. గురుకులాలలో పనిచేస్తున్న టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ బదిలీల కోసం పెట్టుకున్న దరఖాస్తులను పరిష్కరించి సొంత జిల్లాలకు పంపించేలా ఏర్పాటు చేయాలి, దాని వలన స్థానికంగా ఉండడం వలన ఎక్కువ ఇవ్వడానికి అవకాశం దొరుకుతుంది.

గురుకులాలలో ఇంటర్మీడియట్ డిగ్రీ కళాశాలలో చదివే విద్యార్థులకు ఇండియన్ సివిల్ సర్వీసెస్, తెలంగాణ రాష్ట్ర పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేయాలి

కొన్ని గురుకులాలలో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా అనేక రిపేర్లు చేపించని కారణంగా శిథిలావస్థలో ఉన్నాయి కావున వెంటనే బాత్రూంలకు డోర్స్, హాస్టల్లో బెడ్స్ లాంటివి తక్షణం ఏర్పాటు చేయాలి ఒదుకులాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. కాని అలాంటి ప్రయత్నాలు ప్రభుత్వపరంగా మొదలు పెట్టినట్లు లేదు. కావున ఆ వైపుగా అడుగులు వేసేందుకు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలి

ఇప్పటికే గురుకులాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ఈ విద్యా సంవత్సరంలో కూడా కొనసాగేలా చర్యలు తీసుకోవాలి. ప్రతి గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో సేవలందిస్తున్న సిబ్బందికి సమయానికి జీతాలు బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి. గురుకులాలలో ఉండే విద్యార్థులకు ముఖ్యంగా ఆరోగ్య రక్షణ విషయంలో అవసరమైన మందులు ఏర్పాటు హాస్పిటల్ సౌకర్యం డాక్టర్లు, నర్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి గత విద్యా సంవత్సరంలో కొన్ని గురుకుల పాఠశాలలో మత సంబంధిత బోధనలు జరిగినవన్నీ మా దృష్టికి వచ్చింది కావున భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి బీసీ గురుకుల లో ఐదో తరగతిలో మిగిలిన అడ్మిషన్లను ఎస్సీ ఎస్టీలకు ఇస్తూ బీసీల అవకాశాలకు గండి కొడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది కావున బిసి గురుకులాలలో సీట్లను బీసీలకే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

ఇంటర్మీడియట్ కాలేజీలలో ఆన్లైన్ అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకే అడ్మిషన్లు ఇస్తున్నారని తెలిసింది కావున ఆన్లైన్ పోర్టల్ ఇప్పటికే మూసివేశారు ఎవరైనా నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు ఆర్థిక సమస్యలు ఉన్నవారికి మానవతా దృక్పథంతో మిగిలిన అడ్మిషన్లను ఇవ్వాల్సిందిగా మనవి

గురుకులాలలో ఏ జీవో అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్లను నియమించాలి

బీసీ గురుకులాలలో ఖాళీగా ఉన్న ఆర్ సి ఓ పోస్టులను వెంటనే నింపి బాధ్యతలు అప్పగించాలి

గురుకులాలలో ఖాళీగా ఉన్న స్వీపింగ్, శానిటేషన్ పోస్టులను నింపి పరిశుభ్రమైన వాతావరణం కోసం సిబ్బందిని నియమించాలి 6, 7, 8 తరగతులలో మిగిలిన బ్యాక్ లాగ్ ఉన్న ఖాళీలను నిరుపేద ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు వారి పిల్లలకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

గత ఏడాది కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ గురుకులాలలో విద్యార్థులకు కేవలం అకాడమిక్ పాఠాలు మాత్రమే కాకుండా ఇతర ట్రెకింగ్ సేలింగ్ లాంటి వాటిల్లో శిక్షణ ఇచ్చి ఎవరెస్టు ఎక్కడం కోసం పిల్లల్ని పంపించడం గొప్ప విషయం ఇలాగే వచ్చే ఏడాది కూడా మరింతమందికి శిక్షణ కల్పించాలని కోరుతున్నాం గురుకులాలలో అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతికి పాల్పడిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేస్తూ వారికి తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలి తద్వారా అకాడమిక్ వ్యవస్థ బలోపేతం అవుతుంది వచ్చే విద్యా సంవత్సరంలో కూడా క్రమశిక్షణ అవినీతి అక్రమాల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని కోరుతున్నాం గురుకులాలలో చదువుతున్న విద్యార్థులు దేశస్థాయిలో జరిగే పోటీ పరీక్షలు అయినా ఐఐటి, నీట్ అడ్మిషన్లు పొందేందుకు తగిన రీతిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటున్నాము పైన తెలిపిన విషయంపైన బీసీ కమీషన్ మీరు తగిన చర్యలు తీసుకునేలా మరియు ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచేలా సహకరించాలని మనవి.

## ఘనంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపు వేడుకలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హఫీజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించే అమ్మవారి పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా, కన్నుల పండుగలా నిర్వహించడం జరిగింది. .ఈ కార్యక్రమాన్ని అశేషమైన భక్తజనంతో పాటు అభిమానులు,నాయకులు, ప్రముఖుల మధ్య ఎంతో కోలాహలంగా జయప్రదంగా నిర్వహించుకోవడం జరిగింది అని గౌతమ్ తెలియ జేస్తూ ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.ప్రత్యేకంగా పాల్గొన్న పోట్టెలు,నృత్య కళాకారులు,భక్తులు స్థానిక ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన పి ఎ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ,మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి,సినీ నటుడు మంచు మనోజ్ ,కార్పొరేటర్లు వి.జగదీశ్వర్ , రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పల పాటి శ్రీకాంత్, సంఘసేవకులు, మిర్యాల రాఘవరావు తదితర ప్రముఖులకు ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ ఆశీస్సులు,స్నేహం,ప్రోత్సాహం ఇలా ఎప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.


## మహాత్మ జ్యోతిబాపూలేలో ఘనంగా బోనోత్సవ సంబురాలు





**చౌటుప్పల్.జులై 23.ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల,కళాశాలలో బుధవారం బోనాల పండుగను ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బోనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బోనాలను అలంకరించారు,పాఠశాల ఆవరణలో జానపద గేయాలకు విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం నృత్యాలు చేసి బోనాల పండుగ సందడి చేశారు. విద్యార్థులు పోతురాజుల విన్యాసాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహిళా ఉపాధ్యాయులు తలపై బోనం పెట్టుకుని డప్పు చప్పుళ్లతో, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి బోనాలను గ్రామదేవతకు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్, ఏటీపీ షబానా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**చౌటుప్పల్, జులై 23. ప్రభాతసూర్య:** దేశం కోసం పనిచేస్తాం, తగిన వేతనం సాధిస్తామని నినాదం భారతీయ మజ్దూర్ సంఘ్ సొంతమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ చౌటుప్పల్ ఖండ ప్రతినిధి చినుకని యువరాజు అన్నారు.బుధవారం పట్టణ పరిధిలోని లింగోజిగూడెం గ్రామ పరిధిలోని వంశీ రబ్బర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో భారతీయ మజ్దూర్ సంఘ్ కమిటీ ఆధ్వర్యంలో 70వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను పరిశ్రమ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎంఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పర్నె రాజీ రెడ్డి, చౌటుప్పల్ ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధి చినుకుని యువరాజు లు పాల్గొని బిఎంఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్మికులందరికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులలో దేశం పట్ల అంకితభావం ఉన్నప్పుడే వారిలో దేశభక్తి నిర్మాణం అవుతుందని అన్నారు. దేశం నిలిస్తే కార్మికులు నిలుస్తారని తెలిపారు. భారతదేశంలో అన్ని కార్మిక సంఘాల కంటే అత్యధిక సభ్యత్వం కలిగిన కార్మిక సంఘ బిఎంఎస్ అని కొనియాడారు. బి ఎం ఎస్ కు మొదట దేశ సంక్షేమమని , రెండో స్థానం పరిశ్రమ సంక్షేమమని, తృతీయ స్థానం కార్మిక క్షేమమని అన్నారు.కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన నాలుగు కార్మిక చట్టాలను, మొదటి రెండు కార్మిక చట్టాలను బిఎంఎస్ స్వాగతించిందని తెలిపారు. మిగతా రెండు చట్టాలను సవరణలు చేయాలని కోరారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎంఎస్ శాఖ ప్రధాన కార్యదర్శి బోలమోని రాజు, చౌటుప్పల్ ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధి చినుకని యువరాజు,కార్య అధ్యక్షులు కొండ ఐలయ్య,కార్యదర్శి ఎస్ మధు,కోశాధికారి పర్నే రాజిరెడ్డి,కురిమి వెంకటేష్,నర్ర సత్యేందర్, బొబ్బల లింగారెడ్డి కార్మికులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని ఇచ్చే మన చద్దన్నం

**మళ్లీ పాత తరం వైపు మొగ్గు చూపడం**

**నిర్వాహకులు కేవైగిరి**




నల్గొండ జూలై 23 ప్రభాత సూర్య చరిత్ర పునరావృతం అవుతుందని అనే చందంగా ప్రస్తుత జీవనశైలి వ్యాధులను తట్టుకునేందుకు మళ్లీ పాత తరం వైపు మొగ్గు చూపడం పరిష్కారమని చిరుధాన్యాల శ్రేష్టమని నిపుణులు చెబుతున్నారు. చిరుధాన్యాలు ఒకప్పటి నిరుపేదల ఆకలి తీర్చేది. ఆధునిక రోజులలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని స్పృహ అందరికీ అవగాహన వచ్చింది మన నల్గొండలో నోరూరిస్తున్న మన చద్దన్నం జీరో ఆయిల్ మరియు మసాల పాత తరం వంటకాలను అందుబాటులోకి తెచ్చినందుకు స్థానికుల హర్షం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన మన చద్దన్నం నిర్వాహకులు కే వై గిరి కస్టమర్లకు నాలుగు రకాల చద్ది అన్నాన్ని అందుబాటులోకి ఉంచారు రాగి చద్దన్నం, జొన్న చద్దన్నం, సజ్జ చద్దన్నం, కొర్ర చద్దన్నం, మరియు అరికలు, సామలు మొదలగు లభించును అని తెలిపారు వీటిని 10 గంటలు నానబెట్టి మట్టి పాత్రలో గోరువెచ్చని పాలు వేసి తోడుగా పెరుగును జత చేస్తారు గిన్నెల పై మూత పెట్టి రాత్రంతా అలాగే ఉంచి ఉదయాన్నే కస్టమర్లకు అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు ఈ విధంగా చేసిన చద్దన్నము ఉపయోగకరమైన బ్యాక్టీరియా లు మన శరీరానికి అవసర పడతాయని తక్షణ శక్తిని కాకుండా మధుమేహం రక్తపోటు, నయం చేయడానికి ఈ సద్దన్నము ఎంతో ఉపయోగపడుతుందని ఈ తయారీ విధానంలో ఎలాంటి నూనె పదార్థాలు ఇతరత మసాలాలు వాడడం జరగదు అందుకు గుండెకు ఎంతో మేలు చేస్తాయని ఈ యొక్క చద్దన్నం తిన్న వారికి రక్తపోటు మధుమేహం క్రమేపి తగ్గుతుందని ఇలాంటి ఆర్గానిక్ ఫుడ్ తీసుకోవటం వలన వందేళ్ల ఆరోగ్యం మరియు వృద్ధాప్యం దరి చేరవు అలాగే అధిక పోషకాలు షుగర్ రాదు, కొలెస్ట్రాల్ ఉండదు బరువు పెరగడం ఉండదు అని చిరుధాన్యాలతో సద్దన్నం తినటం మేలు అని తెలిపారు

## అస్తవ్యస్తంగా ఎస్సీ గురుకుల పాఠశాలలు

## స్వేరోస్ రాష్ట్ర కో కన్వినర్ అనుముల సురేష్




**నల్గొండ జులై 23 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వేరోస్ రాష్ట్ర కో కన్వినర్ అనుముల సురేష్ స్వేరో మాట్లాడుతూ, అస్తవ్యస్తంగా ఎస్సీ గురుకుల పాఠశాలలు మారడానికి కారకులైన ఎస్సీ గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సెక్రటరీ గా ఉన్న సమయంలో ఎవరెస్టును ఎక్కిన గురుకులాలు,రేవంత్ పాలనలో అస్తవ్యస్తంగా మారి ఆత్మహత్య లకు అడ్డాలుగా మారాయి అని ఆయన అన్నారు. ఎస్సీ గురుకుల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి, ఫుడ్ పాయిజాన్ అయి విద్యార్థులు మంచాల భారీ పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది, ఈ సంఘటనలకు కారణమైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఎస్సీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే నింపాలి, ఇప్పటివరకు 40% సీట్లను కూడా పూర్తిచేయలేదు. గురుకుల విద్యా వ్యవస్థపై సీఎం రేవంత్ రెడ్డి సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారు, ఎస్సీ సామజిక వర్గానికి విద్యా వ్యవస్థను దూరం చేయాలనే కుట్రలో భాగంగా అలుగు వర్షిణి రూపంలో గురుకులాలను చిన్న భిన్నం చేస్తున్నారు. ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ గురుకుల సెక్రటరీగా ఉన్నప్పుడు గురుకులాల్లో నాణ్యతమైన విద్యా బోధన ఇప్పించటంలో కీలక పాత్ర పోషించారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి గురుకుల సమస్యలను పరిష్కరించకుంటే స్వేరోస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఉద్యమమే చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు బొజ్జ పాండు,వెంకట్, వసంత్, రాఘవేంద్ర, కిరణ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా దొంగలను ముఠా ను అరెస్టు చేసిన నల్లగొండ జిల్లా పోలీస్-

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




**నల్గొండ జూలై 23 ప్రభాత సూర్య** వీరి వద్ద నుండి 25 లక్షల విలువ గల (20) తులాల బంగారు ఆభరణాలు, 1 కేజీ 800 గ్రాముల వెండి ఆభరణాలు మరియు ఒక వెండి చెంబు, పల్లెము మొత్తం 2.5 కేజీలు ఒక మోటార్ సైకిల్, రెండు లాప్ టాప్ లు, మౌస్, స్పీకర్, నేరస్తుల యొక్క నాలుగు సెల్ ఫోన్లు గత సంవత్సర కాలం నుండి తెలంగాణ రాష్ట్రం లోని రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమీషనరేట్ పరిదిలలో మరియు నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో రాత్రి పూట తాళము వేసి వున్న ఇండ్లనే టార్గెట్ గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న (04) గురు సభ్యులు గల అంతర్ జిల్లా దొంగల ముఠాను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు నల్గొండ- డి.ఎస్.పి .శివరాం రెడ్డి పర్యవేక్షణ లో నల్గొండ- టు టౌన్ సర్కిల్ సీఐ .రాఘవ రావు ఆధ్వర్యం లో నల్గొండ- టు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై .సైదులు మరియు వారి సిబ్బంధి చాకచక్యంతో వ్యవహరించి నేరస్తులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి విలువైన బంగారు ఆభరణాలు మరియు వెండి నగలు మరియు మోటార్ సైకిళ్ళు, లాప్ టాప్ లు, సెల్ ఫోన్ స్వాధీనము చేసుకొననైనధి. ఇట్టి కేసును నల్గొండ డి.ఎస్.పి శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ- టు టౌన్ సర్కిల్ సీఐ రాఘవ రావు ఆధ్వర్యంలో , పట్టిబడి చేసిన నల్గొండ- టు టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్సై సైదులు ని, నల్లగొండ రూరల్ ఎస్సై సైదా బాబు ని మరియు హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు , కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి , శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా యస్పీ గారు అబినంధించి రివార్డ్ లు అందజేయడం జరిగింది .

## వామపక్ష విద్యార్థి సంఘాల ప్రతినిధుల అరెస్ట్..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికై బుధ వారం చేపట్టిన బంద్ సందర్భంగా శేర్లింగంపల్లిలో వివిధ పాఠశాలలు కళాశాలలు బంద్ ల అనంతరం సెక్రటేరియట్ ముట్టడిలో భాగంగా పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి టీ.నితీష్ జే.ధర్మ తేజ విద్యార్థి సంఘ నాయకులను నాంపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## గురుకుల విద్యార్థినీలకు డిక్షనరీలు అందజేత



**చౌటుప్పల్.జులై 23. ప్రభాత సూర్య:** లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో బుధవారం మల్టిపుల్ జేఎల్టి కోఆర్డినేటర్ లయన్ పీఎంజేఫ్ మదన్ మోహన్ రేపాల లైన్స్ క్లబ్ చౌటుప్పల్ తిరందాసు జగన్ అధ్యక్షతన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. కామిశెట్టి భాస్కర్ అందించిన డిక్షనరీలను వారి చేతుల మీదుగా విద్యార్థులకు డిక్షనరీలు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షుడు తిరం దాసు జగన్ కుమారుడు తిరందాస్ ఆశ్రిత రామ్ జన్మదిన సందర్భంగా పట్టణ కేంద్రంలోని అమ్మ నాన్న ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ లయన్ పీఎంజేఫ్ తీగల మోహన్ రావు, ఆర్ సి,పీఎంజేఫ్ చెరుపల్లి నరసింహులు, జెడ్ సి శ్రీనివాస్ చారి, చార్టెడ్ ప్రెసిడెంట్ దాచేపల్లి ప్రకాష్, అధ్యక్షుడు తిరందాసు జగన్, సెక్రటరీ భాషా, ట్రెజర్ మంగయ్య, డిస్టిక్ లైన్స్ క్లబ్ మెంబర్స్ లైన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ డిస్టిక్ మెంబర్స్ మోగదాల రమేష్ గౌడ్, ఫాస్ట్ పిఎస్టిలో ఆంజనేయులు, ప్రశాంత్, లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలకు వెంటనే బీటీ రోడ్డు వేయాలి

అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా...వినతి పత్రం అందజేత

నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్




**చౌటుప్పల్.జులై 23. ప్రభాత సూర్య :** సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలోని హాబిటేషన్ గ్రామాలైన గొల్లగూడెం,నాగంవారి గూడెం గ్రామాలకు రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్విరాజ్ గౌడ్ అన్నారు. గ్రామాలకు రోడ్ల సౌకర్యాలతో పాటు, అల్లం దేవి చెర్వు గ్రామానికి రేషన్ షాప్ ఏర్పాటు చేయాలని కోరుతూ సుర్విరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం చౌటుప్పల్ ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డి.ఈ కి అందజేశారు . ఈ సందర్భంగా సంస్థాన్ నారాయణపురం బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ.. గత ఐదు, ఆరు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వాలకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా బురదమయమై వరదలు వచ్చినప్పుడు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు.ఆ సమస్యను తీర్చడం కోసం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెంటనే స్పందించి గొల్లగూడెం, నాగం వారి గూడెం గ్రామాలకు బీటీ రోడ్లను వేయాలన్నారు.అదేవిధంగా అల్లందేవిచెర్వు గ్రామపంచాయతీ పరిధిలో రేషన్ షాపు లేక ఆ గ్రామ పంచాయతీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉచిత రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి కిరాయి డబ్బులు పెట్టుకొని పక్క గ్రామపంచాయతీలు అయిన సర్వేల్, కోతులాపురం గ్రామాలకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకునే క్రమంలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందులోనూ వృద్ధులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానికోసం యుద్ధ ప్రాతిపదికన అల్లందేవిచెర్వు గ్రామంలో రేషన్ షాపును ఏర్పాటు చేయాలని కోరుతూ డి.ఈకి వినతిపత్రం అందజ ేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, గొల్లగూడెం భూత్ అధ్యక్షులు గోధుమగడ్డ జంగారెడ్డి, ముక్కర్ల లింగస్వామి యాదవ్, సుర్వి వెంకటేష్ గౌడ్,గోధుమ గడ్డ మహేందర్ రెడ్డి,సుర్వి నరేష్ గౌడ్,సుర్వి శేఖర్ గౌడ్,ఎలిమినేటి రాజేందర్ రెడ్డి, సామ రఘుమారెడ్డి, వంటల రవి యాదవ్, గుండు లింగస్వామి గౌడ్, సుర్వి మహేష్ గౌడ్, వంటల లింగస్వామి యాదవ్,గోధుమగడ్డ నరేందర్ రెడ్డి, నోముల జనార్ధన్ రెడ్డి,అన్యాలపు లింగస్వామి,ఎలిమినేటి శ్రీనివాసరెడ్డి,సుర్వి శేఖర్ గౌడ్, వంటల మహేష్ యాదవ్, అల్లం దేవి చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి రాజీనామాపై బిజెపి వివరణ ఇవ్వాలి

బీహార్ ఓటర్ల సమగ్ర సవరణ వెనుక బిజెపి ఎన్నికల ఉద్దేశం దాగి ఉంది.

పౌరసత్వాన్ని నిర్ణయించే విషయంలో ఎన్నికల సంఘం ప్రవేశిస్తుంది.

గురుకులాలలో జిల్లాను యూనిట్ గా తీసుకోవాలి.

బీసీ రిజర్వేషన్ పై కేంద్రం నిర్ణయం తీసుకోవాలి.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.



**బీబీనగర్, జూలై 23( ప్రభాత సూర్య):** ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ రాజీనామా పై బిజెపి వివరణ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపరాష్ట్రపతి రాజీనామా పార్లమెంట్లో తీవ్ర చర్చకు దారితీస్తుంది అన్నారు. భారీగా నోట్ల కట్టలతో పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ పై వ్యవహరించిన తీరు, కాశ్మీర్ పహల్గం వైఫల్యం పై ప్రతిపక్ష నాయకునికి ఎక్కువ సమయం ఇచ్చిన నేపథ్యంలో రాజీనామా జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. దీనిపై బిజెపి సమగ్ర వివరణ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో కేంద్ర బిజెపి ప్రభుత్వ ఎన్నికల ఉద్దేశం దాగి ఉందన్నారు. ఎన్నికల కమిషన్ ఒక అడుగు ముందుకు వేసి భారత పౌరసత్వాన్ని నిర్ణయించే విషయంలో ప్రవేశిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ చొరబాటు దారుల పేరుతో మైనార్టీల ఓట్లు తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని బిజెపి విఫల ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 8న దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతున్నామన్నారు ఎన్నికల కమిషన్ అ ప్రజాస్వామ్యిక విధానాలపై మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరసన తెలుపుతామన్నారు. రాష్ట్ర శాసనసభ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్రపతికి పంపించిందన్నారు. మూడు నెలలు దాటుతున్న నేటికీ ఆ విషయంపై ఆమోదం తెలపలేదని, కనీసం బిజెపి తమ అభిప్రాయ వివరణ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రము పనిచేస్తుందన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి రావలసిన నిధులపై ఒత్తిడి తీసుకురావడంలో ఘోరంగా విఫలమైనారని తెలిపారు. వారి వల్ల రాష్ట్రానికి ఏ విధమైన ఉపయోగం లేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ లో నేటికీ నిధుల కొరతతో వైద్యం సరిగా అందడం లేదన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం మాదిరిగానే దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ వైద్యశాలలో వైద్యం అందుతుందని ఎద్దేవా చేశారు. ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా సిబ్బందిని మౌలిక సదుపాయాలు కొరకు నిధులు కేటాయించాలన్నారు. మూసి ప్రక్షాళన కోసం రూ4.5 వేల కోట్లు కావాలని కేంద్రానికి పంపిన ఫలితం లేదన్నారు. మూసి కాలుష్యంతో ఇక్కడి మహిళలకు గర్భస్రావాలు, ప్రజలకు చర్మ వ్యాధులు, ఇతర అనేక వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మూసి ప్రాజెక్టు కోసం నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కేంద్రానికి నేరుగా వినతి పత్రాలు అందజేస్తుందని దీనివల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రజా అభిప్రాయాలను తీసుకొని అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్రం పై పోరాటం చేయాలన్నారు. ప్రైవేటు విద్యాలయాలు, కార్పొరేట్ విద్యాలయాలలో ఇష్ట రాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి చేస్తున్న విషయంపై విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటాలకు సిపిఎం మద్దతు ఉంటుందన్నారు. గురుకులాలను జిల్లా ప్రతిపాదికన మెరిట్ నిర్వహించాలని కోరారు. రాష్ట్రాన్ని కేంద్రంగా తీసుకోవడంతో విద్యార్థులు తమ స్థానికతను కోల్పోతున్నారని వివరించారు. దీంతో గురుకులాలలో చేరికలు తగ్గిపోతున్నాయన్నారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తే అరెస్టులు చేసుకోవడం కాంగ్రెస్కు చెల్లిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అవుతున్న నేటికీ జాబ్ క్యాలెండర్ను ప్రకటించలేదన్నారు. కొత్త నోటిఫికేషన్ వేయకపోవడంతో విద్యార్థులు చదువుకొని ప్రతిభ ఉన్న ఉద్యోగాలు రావడం లేదన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఆర్టీజెన్సీ కింద పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు పర్మినెంట్ చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు తమ ప్రకటించిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000, మహిళలకు రూ. 2500,కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, ఎస్సీ, ఎస్టీలకు దళిత బంధువు లాంటి వూసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇల్లు లేక అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఇండ్ల నిర్మాణ నిధులు కేటాయింపు అర కోరగానే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని వారికి 120 గజాలు స్థలం చొప్పున ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఆ ప్రజలే గుణపాఠం చెప్తారని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై అఖిలపక్ష పార్టీ నాయకులతో మాట్లాడి కేంద్రంతో మాట్లాడాలని కోరారు. బనకచర్లపై ఏపీతో ఇలాంటి చర్చలు జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంటే ఏపీ మంత్రి బనకచర్లపై మాట్లాడినామని, త్వరలోనే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని అక్కడి ప్రజలకు తెలియజేస్తున్నాడు అన్నారు. ఇందులో నిజానిజాలు తెలియవలసి ఉందన్నారు పక్క రాష్ట్రమైన తమిళనాడులో స్టాలిన్ తమ రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్షాలను కలుపుకొని ముందుకు పోతున్నారన్నారు. అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను అణచి వేయడానికి చూస్తే పత్తి ఘటన తప్పదని హెచ్చరించారు. కేంద్రం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు 8 గంటల పనిని 10 గంటలకు మారుస్తూ సంతకాలు చేశారన్నారు. కనీస వేతనం అమలు జరగడం లేదన్నారు. బసవతారక నగర్ భూమిని లాక్కునేందుకు ప్రైవేటు గుండాల తోటి ప్రజలపై దాడి చేయిస్తున్నారని విమర్శించారు. ఆ పేద ప్రజలకు సిపిఎం మద్దతు ఇచ్చి అండగా ఉంటుందన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజుకురూ. 600,కనీసం 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, గడ్డం వెంక టేష్, పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి


## -తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత



**చౌటుప్పల్.జూలై 23. ప్రభాత సూర్య:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పాఠశాలల,ఉపాధ్యాయలప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తీసుకున్న మూడు దశల ఆందోళన కార్యక్రమంలో భాగంగా జూలై 23,24 తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రికి మండల తహసిల్దార్ల ద్వారా మెమోరండం ఇచ్చుట, ఆగస్టు ఒకటో తారీఖున 33 జిల్లా కేంద్రాలలో ధర్నాలు, ఆగస్టు 23వ తేదీన రాష్ట్ర కేంద్రం హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమత తెలిపారు. ఉపాధ్యాయుల తక్షణ సమస్యల డిమాండ్ల పరిష్కారం కోసం బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలిపారు. మండల తహసీల్దారుల ద్వారా ముఖ్యమంత్రికి వినతిపత్రం పంపించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 1) అన్ని క్యాడర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ తక్షణమే విడుదల చేయాలి. 2) జీవో నెంబర్ 25న సవరించాలి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలి. 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు వర్క్ లోడ్ కనుగుణంగా టీచర్ పోస్టులు కేటాయించాలి. 3) అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి. 4)మెమో నెంబర్ 57ను ఇంప్లిమెంట్ చేస్తూ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఆప్షన్ ఇవ్వాలి. 5) సిపిఎస్ రద్దు చేసి ఒపీఎస్ ను పునరుద్ధరించాలి. 6) 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలి. 7) సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలి. 8) కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలి. 9) మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలి 10) పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని 01/07/ 2023 నుండి అమలు చేయాలి. 11) పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తుల అవసరాలకు ఇస్తున్న పైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలి. 12) విద్యారంగంలో ఎన్జీవోల జోక్యాన్ని తగ్గించాలి. 13) జూనియర్ లెక్చరర్ పదోన్నతులలో స్కూల్ అసిస్టెంట్లకు 40 శాతం వాటాను పునరుద్ధరించాలి తదితర 30 డిమాండ్ల సాధన కోసం మెమోరండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు మమతా, జిల్లా కార్యదర్శి వెంక రెడ్డి, మండల అధ్యక్షులు కే శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.పరమేశం, టీఎస్ యుటిఎఫ్ నాయకులు జి. వెంకటేశ్వర్లు,నరేష్ పాల్గొన్నారు.

## కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉంటా

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి




**కుత్బుల్లాపూర్, జులై 23 (ప్రభాత సూర్య) :** కార్మికుల పక్షాన పోరాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా ముందుంటానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రేరనీ ఇండస్ట్రీస్" లో రంజన్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా రంజన్ కుమార్ కు ఎడమ చేతి బొటనవేలు కట్ అయింది. వెంటనే అక్కడున్న తోటి కార్మికులు అలాగే కంపెనీ యొక్క యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేయించి, రంజన్ కుమార్ అనే కార్మికుడిని ఇంటికి పంపించారు. ఆ తర్వాత పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని తగిన న్యాయం చేయాలని ఎన్నిసార్లు అడిగినా రంజన్ కుమార్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం ఇబ్బంది పెడుతూ పంపించేవారు. అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు రంజన్ కుమార్ కు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన " ప్రేరణి ఇండస్ట్రీస్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రంజన్ కుమార్ కు నష్టపరిహారం (ఒక లక్ష నలభై వేల) రూపాయలు ఇప్పించాడు. కార్మికుడు రంజన్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవ సేవ... దివ్యాంగురాలికి వీల్ చేరును అందించడం అభినందనీయం

దివ్యాంగురాలికి వీల్ చైర్ ను అందించి మరోసారి మానవత్వం చాటుకున్న మస్తాన్ రెడ్డి

టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




**కూకట్ పల్లి, జులై 23 (ప్రభాత సూర్య) :** కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం మాధవ సేవ చేసినట్టేనని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వివేకానంద నగర్ మస్తాన్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. కాలనీకి చెందిన దివ్యాంగురాలికి అండగా నిలిచారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ చేతుల మీదుగా రోడ్డు నెంబర్ 10లో నివాసం ఉండే పి సన్యాసి రావు కూతురు కృష్ణవేణికి వీల్ చైర్ అందించారు. తన అభిమాన నాయకుడు బండి రమేష్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగానే వీల్ చైర్ అందించినందుకు సంతోషంగా ఉందని మస్తాన్ రెడ్డి చెప్పారు. దివ్యాంగురాలికి వీల్ చైర్ సాయం చేసిన మస్తాన్ రెడ్డిని ఈ సందర్భంగా బండి రమేష్ అభినందించారు. సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాంగ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో దూదేకుల కులానికి ప్రాధాన్యత ఇవ్వాలి

-దూదేకుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సలీం



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** రాబోయే ఎంపీటీసీ జెడ్పిటిసి సర్పంచ్ ఎన్నికల్లో బిసి-బి వర్గంలో ఉన్న దూదేకుల కులస్తులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని దూదేకుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ సలీం డిమాండ్ చేశారు. నిన్న ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో బిసి-బి సామాజిక వర్గంలో ఉన్న దూదేకుల కులస్తులు సుమారు లక్ష జనాభా కలిగి ఉన్నారని ఖమ్మం జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలలో బీసీ కేటగిరిలో దూదేకుల కులస్తులకు కనీసం ఒక్క స్థానమైన కేటాయించాలని కోరారు. ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని బీసీ సామాజిక వర్గం లో ఉన్న దూదేకుల కులానికి ఎంపిటిసి మరియు సర్పంచ్ స్థానాలలో ప్రాధాన్యత ఇవ్వాలని నామినేటెడ్ పదవుల్లో సైతం పార్టీ పదవులలో ఆకాశం కల్పించాలని కోరారు.

## విష సర్పాలను రక్షిస్తూ అరుదైన సేవ..పొట్ట వెంకటేష్





**సంస్థాన్ నారాయణపురం,జూలై 23( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఓ ఇంట్లో ఆరడుగుల తాచుపాము వెళ్ళడంతో ఇంటి యజమాని పాములు పట్టే అతనికి సమాచారం ఇవ్వడంతో భారీ తాచుపామును పట్టుకున్న పొట్ట వెంకటేష్.... గత 16. సంవత్స రాలుగా ఈ సేవ చేస్తున్నందుకు సన్మానించిన నారాయణపురం గ్రామస్తులు... ఇప్పటివరకు సుమారు 2500 విషపూరిత పాములను పట్టుకున్నట్టు తెలుపుతున్న పొట్ట వెంకటేష్ అనంతరం పొట్ట వెంకటేష్ మాట్లాడుతూ తాము రెండు తరాలుగా పాములను పట్టి జీవనోపాధి పొందుతున్నామని ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ పాములున్న మాకే సమాచారం అందిస్తారు మేము వాటిని ఎంతటి భయానక పాములైన పట్టుకొని అడవి ప్రాంతంలో వదిలిపెడతాము పాముల్ని చంపనీయము. పాములను పట్టుకున్న తరువాత వారు తమకు తోచిన విధంగా సహాయం చేస్తే తీసుకుంటాము తప్ప మేము డబ్బులు డిమాండ్ చేయమని తెలుపుతున్న పొట్ట వెంకటేష్.

# పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అర్హులైన ముస్లిం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు రేషన్ కార్డులు జారీ

ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల




**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** పేద ముస్లిం ప్రజల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముస్లిం మైనారిటీ సోదరుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరానికి 4 పక్కల 4 ఖబరస్తాన్ లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే స్థానిక కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశామని గత కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ హయాంలో ఖబరస్తాన్ ల ఏర్పాటుకు కృషి చేసి భూమి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారని మంత్రి ప్రశంసిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నగరంలో అవసరమైన చోట ఇతరులకు ఇబ్బంది కలగకుండా ఖబరస్తాన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపు చేయాలని మంత్రి అదనపు కలెక్టర్ కు సూచించారు. ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న ఖబరస్తాన్ లకు కాంపౌండ్ వాల్, షెడ్, బోర్ వెల్ ఇతర మౌళిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో ఫైర్ స్టేషన్ వద్ద కోటి రూపాయలు ఖర్చు చేసి షాది ఖానా నిర్మించామని ప్రస్తుతం ఆ షాదీ ఖానా మరమ్మతులకు నిధులు కేటాయించామని ఆ పనులు పూర్తి చేసి హజ్ హౌస్ క్రింద ముస్లిం కమ్యూనిటీ మీటింగ్ హాల్ గా వినియోగించాలని మంత్రి తెలిపారు. గతంలో రెండు షాదిఖానాల నిర్మాణానికి రెండు కోట్లు చొప్పున 4 కోట్ల రూపాయలు మంజూరు చేసామని మంత్రి గుర్తు చేశారు. ముస్లిం మత పెద్దలందరూ కూర్చుని అనువైన స్థలం చూపిస్తే షాదిఖానా నిర్మాణం చేపిస్తానని మంత్రి అన్నారు. లక్షల ఎకరాలలో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడుతూ ముస్లింల అభివృద్ధికి వినియోగించేలా ప్రభుత్వం నుంచి కార్యాచరణ చేపడతామని అన్నారు. నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల లబ్ధిదారులలో 10 శాతం తప్పనిసరిగా ముస్లింలు ఉండాలని అన్నారు.గుడిసెలో ఉండే ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద 50 శాతం పేద ముస్లిం యువతకే అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా మాట్లాడుతూ ఎల్బీ నగర్ ఖానాపురం కొత్తగూడెం ప్రాంతాలలో 2 ఎకరాల చొప్పున మొత్తం 6 ఎకరాలు ఖబరస్తాన్ ఏర్పాటుకు కేటాయించడం జరిగిందని 12 కోట్ల రూపాయల విలువ గల భూమి కేటాయించడంలో మంత్రి కీలకపాత్ర పోషించారని అన్నారు. ఖబరస్తాన్ లో ఒక షట్టర్ బోర్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిప్యూటీ మేయర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పురంధర్ ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు ముస్లిం ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి జర్నలిస్టులు ఏకం కావాలి

ప్రభుత్వం స్పందించి జర్నలిస్ట్ కోటా కింద ఎమ్మెల్సీ నీ ఏర్పాటు చేయాలి

భవిష్యత్ కార్యాచరణ కు బీసీ జర్నలిస్ట్ జే.ఏ.సి ఏర్పాటు





**కూకట్ పల్లి, జులై 23 (ప్రభాత సూర్య) :** బిసి జర్నలిస్టులు ఏకం కావాలని బిసి జర్నలిస్టులు ఫోరం జె.ఎ.సి చైర్మన్ నీలకంఠం పిలుపునిచ్చారు. బిసి జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వం స్పందించి జర్నలిస్ట్ కోటా కింద ఎమ్మెల్సీ నీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ కు బీసీ జర్నలిస్ట్ జే.ఏ.సి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర బిసి జర్నలిస్టు జే.ఏ.సి అధ్వర్యంలో బిసి జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం మరియు భవిష్యత్తు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల నీలకంఠం, తెలంగాణ గౌడ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కృష్ణ, అమర్, పద్మశాలి జర్నలిస్టు సంఘం అధ్యక్షులు వీరు మాట్లాడుతూ బిసి జర్నలిస్టు లు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. రాజకీయ నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చే జర్నలిస్టులు మన బాగు గురించి నిర్ణయాలు తీసుకోవడం లేదు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే బిసి ల అందరిని గెలిపించు కోవాలని పిలుపు నిచ్చారు. అలాగే మన కోసం చట్ట సభల్లో మన గొంతు వినిపించడానికి జర్నలిస్ట్ కోట కింద ఎమ్మెల్సీ ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి ఇంకా కొద్ది నెలల్లో రెండు సంవత్సరాలు కాలం ముగుస్తుంది కావున కాల పరిమితి అయిపోగానే బిసి జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ కేటాయించాలి అని డిమాండ్ చేశారు. బీసీ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రైవేటు కళాశాలలో 50% రాయితీ కల్పించాలని,ఇలా అనేక రకమైన విషయాలపై జర్నలిస్టుల సమస్యలపై, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, అక్రిడేషన్ కార్డు, మరియు హెల్త్ కార్డు, ఇన్స్యూరెన్స్, ఉచిత వైద్య సౌకర్యం, చిన్నతరహా పత్రికలు, యూట్యూబ్ ఛానల్ అతి త్వరలో ప్రభుత్వం గుర్తించి అక్రిడేషన్ కేటాయించాలని ఏబిసిడి వర్గీకరణ తీసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు డాక్టర్ జానకిరామ్ సిఆర్, దాదే వెంకటేష్ పటేల్ , బోయిన్ శ్రీనివాస్, మల్లేష్, వెంకటోల శివకృష్ణ గౌడ్, పంతం వెంకటేశ్వర్లు, కుల్ల రాజు, వాసాల బాలరాజు,శ్యామ్ సుందర్, సుగ్రీవుడు, బంటు, సైదులు, వేణు గోపాల్, కిరణ్, గడ్డం ప్రశాంత్ కుమార్, సత్యనారాయణ, తోపాటు అన్ని బిసి సంఘాల జె.ఏ.సి జర్నలిస్టు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ మజ్దూర్ సంఘ్ 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**చౌటుప్పల్,జూలై 23( ప్రభాత సూర్య )** దేశం కోసం పనిచేస్తాం, తగిన వేతనం సాధిస్తామని నినాదం భారతీయ మజ్దూర్ సంఘ్ సొంతమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ చౌటుప్పల్ ఖండ ప్రతినిధి చినుకని యువరాజు అన్నారు.బుధవారం పట్టణ పరిధిలోని లింగోజిగూడెం నందు గల వంశీ రబ్బర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ, భారతీయ మజ్దూర్ సంఘ్ కమిటీ ఆధ్వర్యంలో 70వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను పరిశ్రమ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి ఎం ఎస్ పతాకాన్ని బి ఎం ఎస్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పర్నె రాజీ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కార్మికులందరికి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ ఖండ ఆర్ఎస్ఎస్ ప్రతినిధి చినుకని యువరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతు.. కార్మికులలో దేశం పట్ల అంకితభావం ఉన్నప్పుడే వారిలో దేశభక్తి నిర్మాణం అవుతుందని అన్నారు. దేశం నిలిస్తే కార్మికులు నిలుస్తారని తెలిపారు. భారతదేశంలో అన్ని కార్మిక సంఘాల కంటే అత్యధిక సభ్యత్వం కలిగిన కార్మిక సంఘ బిఎంఎస్ అని కొనియాడారు. బిఎంఎస్ కు ఏ రాజకీయ పార్టీతో సంబంధం కానీ అనుబంధం కానీ రాజకీయ లతీతంగా కార్మికుల కొరకు కార్మికుల చేత కార్మికుల నడుపుకున్న ఏకైక జాతీయ కార్మిక సంఘం బిఎంఎస్ అని తెలిపారు. బి ఎం ఎస్ కు మొదట దేశ సంక్షేమం రెండో స్థానం పరిశ్రమ సంక్షేమం తృతీయ స్థానం కార్మిక క్షేమం అని అన్నారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమలు చేసిన నాలుగు కార్మిక చట్టాలను, మొదటి రెండు కార్మిక చట్టాలను బిఎంఎస్ స్వాగతించిందని తెలిపారు. మిగతా రెండు చట్టాలను సవరణలు చేయాలని కోరారని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంస్థల బిఎంఎస్ చదవడంలో కార్యకర్తల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎం ఎస్ శాఖ ప్రధాన కార్యదర్శి బోలమోని రాజు, కార్య అధ్యక్షులు కొండ ఐలయ్య, కార్యదర్శి ఎస్ మధు, కోశాధికారి పర్నే రాజిరెడ్డి,కురిమి వెంకటేష్, నర్ర సత్యేందర్, బొబ్బల లింగారెడ్డి కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ చౌటుప్పల్ మినీ గూడ్స్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా నందగిరి వెంకటేష్



**చౌటుప్పల్, జూలై 23,( ప్రభాత సూర్య):** చౌటుప్పల మండల పరిధిలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి వెంకటేష్ బుధవారం శ్రీ చౌటుప్పల్ మినీ గూడ్స్ డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా, అత్యధిక ఓట్లు సాధించి నూతన అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులందరూ కలిసి నూతన అధ్యక్షులుగా ఎన్నికైన నందగిరి వెంకటేష్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మినీ గూడ్స్ డ్రైవర్స్ ఓనర్స్ సమస్యల పరిష్కారానికే నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం ఉంచి గెలిపించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వర్ధన్ శంకర్ యాదవ్, బోయపల్లి ప్రసాద్ ,బొంగు లక్ష్మయ్య తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అతిథి ఉపాధ్యాయ అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**మద్దూర్ జులై 23 ప్రభాత వార్త** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పెదిరిపహాడ్ కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఉపాధ్యాయుల దరఖాస్తుల కోసం అప్లికేషన్ చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ గౌరమ్మ ఒక ప్రకటన తెలిపారు. కస్తూరిబా బాలికల కళాశాలలో ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ బోధించేందుకు బి.ఎడ్ సంబంధిత సబ్జెక్టులో పీజీ పాఠశాల స్థాయిలో హిందీ మరియు పిఈటి బోధించేందుకు హిందీ పండిత్ పర్వత పొందిన అదేవిధంగా పి ఈ టి అర్వత బి పెడ్ గల స్థానికత కలిగిన మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

# విద్యలో పరిణితి చెందిన విద్యార్థులను సమాజానికి అందించాలి

-వసతి గృహాలలో కనీస మౌలిక సదుపాయాలు ఉండాలి...

-సరిపడా బాత్రూమ్స్, టాయిలెట్స్,శుభ్రమైన కిచెన్,డైనింగ్,దోమలు రాకుండా మెష్ ఉండేలా మొదటి ప్రాధాన్యత...

-విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్...ఆరోగ్యం ముఖ్యం...

-వసతి గృహాల ప్రిన్సిపాల్స్,స్పెషల్ ఆఫీసర్స్ ఆలోచనా విధానంలో మార్పు రావాలి... -ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తా...

-నియోజకవర్గ వ్యాప్తంగా వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య,మౌలిక సదుపాయాలపై ఆరా...

-పాఠశాల వసతి గృహాల అధికారులతో సమీక్ష సమావేశం... -ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**-చౌటుప్పల్.జూలై 23. ప్రభాత సూర్య:** విద్యార్థులకు మెరుగైన విద్య ఎంత ముఖ్యమో, వసతి గృహాలలోని విద్యార్థుల ఆరోగ్యం కూడా అంతకన్నా ముఖ్యమని, అన్ని పాఠశాలల్లో విద్యలో పరిణితి చెందిన విద్యార్థులను తయారుచేసి సమాజానికి అందించాలని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా బాలికల విద్యాలయాలలో మౌలిక సదుపాయాల కల్పన,విద్యార్థుల సంఖ్య, అత్యవసరంగా చేపట్టాల్సిన పనుల పై ఆయా రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు,చండూరు,నాంపల్లి మర్రిగూడెం, నారాయణపూర్ చౌటుప్పల్ కేజీబీవీ లతో పాటు,నారాయణపూర్ లోని గిరిజన బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల,మునుగోడు లోని వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెంలోని మైనార్టీ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు,చౌటుప్పల్ పట్టణంలోని బంగారిగడ్డ లో గల తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ బాలికల గురుకుల పాఠశాల, సర్వేల్ బాలుర సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల్లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారంపై సుదీర్ఘంగా ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... నాణ్యమైన విద్య ఎంత ముఖ్యమో విద్యార్థుల ఆరోగ్యం అంతకన్నా ముఖ్యమని, వసతి గృహాలలో సరిపడా బాత్రూమ్స్, టాయిలెట్స్, శుభ్రమైన కిచెన్, డైనింగ్ హాల్, దోమలు రాకుండా కిటికీలకు మెష్ ఉండేలా చూసుకోవాలని ఆయా ప్రిన్సిపాల్ లకు సూచించారు.తద్వారా విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ఉంటారని అన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఒక్కో రెసిడెన్షియల్ పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, వారికి సరిపడా మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అనే విషయాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా బాలిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు సరిపడా మౌలిక సదుపాయాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి స్పెషల్ ఆఫీసర్లు తీసుకొచ్చారు. రెసిడెన్షియల్ పాఠశాలలో అత్యవసరంగా చేసే పనులను గుర్తించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో కనీస అవసరాలు ( బేసిక్ నీడ్స్ ) తీర్చడానికి కావలసిన సదుపాయాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.రెసిడెన్షియల్ పాఠశాలలను మైంటైన్ చేసే అధికారులు, ప్రిన్సిపాళ్ల ఆలోచన విధానంలో కూడా మార్పు రావాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పేద విద్యార్థులు చదువుతున్నారని ప్రతి ఒక్కరూ డెడికేటెడ్ గా పనిచేసి పరిణితి చెందిన విద్యార్థులను తయారుచేసి సమాజానికి అందించాలన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా వసతి గృహలలో మెరుగైన మౌలిక సదుపాయల కల్పన కు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తామని, రెసిడెన్షియల్ పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు పెంచిన తర్వాత కూడా భోజనంలో నాణ్యత పెరగలేదని విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. విద్యార్థులకు భోజనం ఎలా పెడుతున్నారనే విషయాలు తెలుసుకోవడానికి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు, ఆన్లైన్ బెట్టింగులకు దూరంగా ఉండాలి

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ మండల ఎస్ఐ ఏ.కృష్ణారెడ్డి




**ప్రభాత సూర్య (మర్రిగూడ):** యువకులు,ప్రజలు మత్తు పదార్థాలకు, ఆన్లైన్ బెట్టింగులకు, లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని ఎస్సై ఏ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం మండల పోలీస్ కార్యాలయంలో నల్గొండ జిల్లా డివైఎఫ్ఐ కమిటీ వారి ఆధ్వర్యంలో గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్, లోన్ యాప్ నిర్మూలనకై జులై 24 నుంచి ఆగస్టు 2 తారీకు వరకు సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.మత్తు పదార్థాలు, ఆన్లైన్ బెట్టింగులు, లోన్ యాప్స్ వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబపరంగా,సమాజపరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆయన అన్నారు. ఎవరైనా గంజాయి ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. మండలం వ్యాప్తంగా ఈ ప్రచారాన్ని మరింత బలపరచడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు...

## సొంత గూటికి చేరిన మర్రిగూడ ఎంపీపీ గండికోట


కాంగ్రెస్ పార్టీ నాయకుల పనితీరు నచ్చక...!

కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిక




**ప్రభాత సూర్య (మర్రిగూడ):** ప్రస్తుత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల పని తీరు, ప్రోటోకాల్, తదితర ముఖ్య అంశాలపై ప్రతినిధ్యం ఇవ్వకపోవడం కారణంగా తాజా మాజీ మండల ఎంపీపీ కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలో కి చేరారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం తాజా మాజీ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి గండికోట రాజమణి హరికృష్ణ ను ఆహ్వానించారు. అధికార పార్టీ కాంగ్రెస్ లో ఉన్న ఆయన, ప్రతిపక్ష పార్టీలోకి రావడానికి, స్థానిక నాయకుల పెట్టిన ఇబ్బందే కారణమని చెప్పుకుంటున్నారు. ప్రోటోకాల్, తదితర ముఖ్య అంశాలపై ప్రతినిధ్యం ఇవ్వకపోవడం, ప్రస్తుత అధికార పార్టీ తీరు, నాయకుల పని విధానం నచ్చని కారణంగానే కాంగ్రెస్ ను వీడి, కారు ఎక్కినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటూ జగన్, జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి, తమ్మడపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ, పిఎసిఎస్ డైరెక్టర్ మేకల గోవర్ధన్, యంజాల యాదగిరి, చెల్లం వెంకటేష్, జిల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూరు ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా సుదగాని నవీన్ గౌడ్



మోటకొండూరు, జూలై 23(ప్రభాత సూర్య): మోటకొండూరు మండలంలోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా మండలంలోని చందేపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ సుదగాని నవీన్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రటరిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

మండల వ్యాప్తంగా 1492 నూతన రేషన్ కార్డులు మంజూరు



**ప్రభాత సూర్య (మర్రిగూడ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా 1492 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. నల్గొండ జిల్లా మర్రిగూడ మండలములోని గుమ్మకొండ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా 1492 మందికి నూతన రేషన్ కార్డులను తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ రఘునందన్, మండల మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డిలు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇది చాతల ప్రభుత్వం, టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా మాటల ప్రభుత్వం కాదు, సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిందని అన్నారు.రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, కార్డు రానివారు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ గారు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీను, మండల పార్టీ రాందాస్ శ్రీను, కుదబక్షపల్లి గ్రామ శాఖ ఊరి పక్క జంగయ్య, పందుల పాండుగౌడ్ , కొర్ర శీను, పోతురాజు ఆంజనేయులు, కారింగు యాదయ్య, మొహమ్మద్ జావిద్, ఆంబోతు లక్ష్మణ్, ఆంబోతు కృష్ణ, ఆంబోతు వెంకట్, కెలవత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ అధ్వర్యంలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామంలో రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో బాగంగా మంగళవారం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో రాచమల్ల కృష్ణ గౌడ్, రాచ మల్ల నాగేశ్వర్ గౌడ్, రాచమల్ల కరణ్ గౌడ్,రాచమల్ల భాస్కర్ గౌడ్, రాచమల్ల సతీష్ గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, నల్ల సంజీవ్ రెడ్డి, బాల్లింగ్ యాదగిరి గౌడ్,వీరమల్ల వీరేందర్ గౌడ్, వీరమల్ల ప్రవీణ్ గౌడ్, వీరమల్ల ప్రశాంత్ గౌడ్, బండారు రాంచందర్ ముధిరాజ్,, రాచమల్ల రవి గౌడ్, రాచమల్ల శ్రీనివాస్ గౌడ్ , రాచమల్ల మురళి గౌడ్ ,చేగురి కిషోర్ గౌడ్,పుట్టా వినయ్ కుమార్ గౌడ్,తాండ్ర వెంకటేష్ గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్, తాండ్ర శంకర్ గౌడ్,తాండ్ర రమేష్ గౌడ్, తాండ్ర శ్రీనివాస్ గౌడ్, తాండ్ర సాయి గౌడ్,తాండ్ర బిక్షపతి గౌడ్, తాండ్ర మహిపాల్ గౌడ్,తాండ్ర వేణు జైరాం , యెల్లంకి శ్రీనివాస్ గౌడ్,కందికొండ శ్రీనివాస్ గౌడ్, బండారు మోహన్ ముధిరాజ్, బండారు మహేందర్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, మన్నె సురేష్ ముధిరాజ్, మన్నె నరేందర్ ముధిరాజ్,తిరుపతి,మానేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, దోర్నాల రవికుమార్ గౌడ్, సత్యారెడ్డి, ప్రకాష్ గౌడ్, ప్రీతం గౌడ్, బాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్ బావి ప్రారంభించిన లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్మోహన్




**చౌటుప్పల్.జులై 23.ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో నెలకొన్న నీటి ఎద్దడిని గమనించి లయన్స్ క్లబ్ సహకారంతో బోరు త్రవ్వకం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బోరు మోటరు బిగించి విద్యార్థులకు నీటి కొరత తీర్చారు. ఈ సందర్భంగా బుధవారం లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రేపాల మదన్మోహన్ , నలగొండ గ్రేటర్ లయన్స్ క్లబ్ తీగల మోహన్రావు, రవీందర్ రావు, గోపాల రెడ్డి లు పాఠశాలను సందర్శించి బోరుబావిని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువ వికాసం అనే కార్యక్రమం ద్వారా యువతకు స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు.అనంతరం విద్యార్థులతో, ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులకు స్వీట్లు బిస్కెట్ ప్యాకెట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవకుమార్ వారిని ఘనంగా సన్మానించి, లైన్స్ క్లబ్ వారికి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పాలకూర్ల సత్యమ్మ, సిహెచ్ రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు స్వేచ్ఛ, భరోసా




**చొప్పదండి, జూలై 23( ప్రభాత సూర్య):** రాష్ట్రంలో మహిళలకు 6,680 కోట్ల రూపాయల విలువైన 200 కోట్ల మహిళా ఉచిత బస్ ప్రయాణం పూర్తి చేసుకున్న సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం . ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్ లలో ఉచితంగా ప్రయాణం కల్పించామన్నారు. మహిళల ఉచిత బస్ ప్రయాణ సేవలను కేటీఆర్, హరీష్ రావు లు జీర్ణించుకుంటలేరని, ఇంటి ఆడబిడ్డను గౌరవించని వారినుండి అంతకన్నా ఎక్కువగా ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. మహిళలు ,విద్యార్థులు ఉచిత బస్సులను విద్యా, ఉద్యోగాలు, జీవనోపాధి, దైవ దర్శనాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు.ఇప్పటి వరకు 6,700 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఉచిత బస్ ప్రయాణం కోసం విడుదల చేశామని రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమమే ప్రాధాన్యత అంశంగా పాలన అందిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సన్మానించి, విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసి డిఎం శ్రీనివాస్, తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంపిడిఓ వేణుగోపాల్ రావు, మున్సిపల్ కమీషనర్, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ఆర్టీసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరవేరబోతున్న అలకాపూర్ టౌన్షిప్ కమ్యూనిటీ హాల్ కోరిక



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** పదేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న అలకాపూర్ టౌన్షిప్ కమ్యూనిటీ హాల్ సమస్య ఒక కొలిక్కి వచ్చినట్లు మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, అహ్మద్ షా ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబును కలిసి వివరించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ ల సూచనల మేరకు మంత్రిని కలిసి అలకాపూర్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ కోసం సౌకర్యాల భూమి (అమెనిటీస్ ల్యాండ్) (సర్వే నెంబర్ 134)మున్సిపాలిటీకి మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంపై ఇది వరకు ఎమ్మెల్యే, మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, హెచ్ ఎండీఏ కమీషనర్ కు లేఖ రాశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి హెచ్ఎండిఏకు తగిన పరిష్కారం అతి త్వరలో పూర్తి చేయాలని సూచించారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.